www.prajasakti.com

ప్రజాశక్తి

శనివారం 11 మే 2024 | 8 పేజీలు

తూర్పుగోదావరి | కాకినాడ | కోనసీమ

నేటితో ప్రచారానికి తెర

మూగబోనున్న మైకులు ఓట్ల అంచనాల్లో అభ్యర్థులు

ప్రజాశక్తి- కాకినాడ ప్రతినిధి

సార్వత్రిక ఎన్నికల ప్రచారానికి నేటితో తెర పడనుంది. ప్రచారం పరిసమాప్తం అవ్వడంతో కీలక ఘట్టం ముగియనుంది. వీధి వీధినా, సందు సందునా మారు మోగిన మైకులు శనివారం సాయంత్రంతో మూగబోనున్నాయి.

ఉమ్మడి జిల్లాలో కాకినాడ, అమలాపురం, రాజమహేంద్రవరం పార్లమెంటు స్థానాలతో సహా 21 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. మార్చి 16న ఎన్నికల నగారా మోగింది. అప్పటి నుంచే ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. గతనెల 18న అసెంబ్లీ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలైంది. అదే రోజు నుంచి ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకూ పని దినాల్లో 25 వరకు నామినేషన్ల స్వీకరించారు. మూడు పార్లమెంటు స్థానాలకు 36 మంది, అసెంబ్లీ స్థానాలకు 254 మంది బరిలో నిలుచున్నారు. ఈ నెల 13 న పోలింగ్ జరగనుంది. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకూ పోలింగ్ జరిపేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. సమస్యాత్మక ప్రాంతాల్లో పోలింగ్ 3 గంటలకే ముగుస్తుంది. ఈనెల 13న ఎన్నికల పోలింగ్ జరగనుంది. జూన్ 4న కౌంటింగ్, ఎన్నికల ఫలితాలను విడుదల చేస్తారు.

మార్చి 16న ఎన్నికల నగారా మోగక ముందు నుంచే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రచారం హోరెత్తింది. ఎన్నికల షెడ్యూల్ విడుదలైన తర్వాత ముమ్మరంగా సాగింది.వారం రోజుల నామినేషన్ల పర్వం ముగిసిన అనంతరం అభ్యర్థులు తమ ప్రచారాలకు మరింత పదును పెంచారు. ఓటర్లను ఆకట్టుకునే అన్ని రకాల ప్రయత్నాలు చేశారు. అధికార పార్టీ అభ్యర్థుల తరపున ప్రచారం చేసేందుకు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 3 సార్లు జిల్లాలో పర్యటించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూనే మరోసారి అవకాశం ఇవ్వాలని కోరారు. అలాగే టిడిపి అధినేత చంద్రబాబు పలు నియోజకవర్గాల్లో ప్రజాగళం సభల ద్వారా ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేశారు. వైఎస్ఆర్సిపి అవినీతి అక్రమాలపై గళమెత్తారు.

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పిఠాపురం నుంచి పోటీ చేస్తుండడంతో ఆయన ఉమ్మడి జిల్లాపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించారు. గత ఎన్నికల్లో రాష్ట్రంలో కెల్లా అత్యధికంగా ఇక్కడి నుంచే ఎక్కువ శాతం ఓట్లు ఆయన ఖాతాలో పడ్డాయి. 14 శాతం ఓట్లు జనసేనకు దక్కాయి. ఈ నేపథ్యంలోనే ఈసారి మరింతగా ఓటింగ్ శాతాన్ని పెంచుకునే విధంగా జనసేనాని విశ్వ ప్రయత్నాలు చేశారు. పిఠాపురం నుంచి స్వయంగా బరిలో నిలుచోవడంతో నియోజకవర్గంలో అనేకసార్లు పర్యటించారు. మూడు సార్లు బహిరంగ సభలు, రెండుసార్లు రోడ్డు షోలు, అనేకసార్లు ముఖ్య కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించారు. భారీ మెజారిటీతో గెలిచే లక్ష్యంగా ఆయన వ్యూహాలు సిద్ధం చేసుకున్నారు. ఇదే సందర్భంలో కాకినాడ రూరల్ తదితర నియోజకవర్గాల్లో పర్యటించి కూటమి అభ్యర్థులను గెలిపించుకునేందుకు గట్టి ప్రచారం చేసారు.

కాకినాడ జిల్లాలో 1637 పోలింగ్ కేంద్రాలు

లోక్ సభ, అసెంబ్లీ ఎన్నికలను సజావుగా జరిపేందుకు యంత్రాగం సిద్ధమయింది.కాకినాడ జిల్లా వ్యాప్తంగా 16,34,122 మంది ఓటర్లున్నారు. వీరి కోసం 1637 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇప్పటికే పోలింగ్ సామగ్రి ఆయా నియోజకవర్గాలకు చేరుకున్నాయి. ఎన్నికల్లో డబ్బులు, మద్యం పంపిణీ,ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే చర్యల నిరోధించడం కోసం ఆరు రకాల నిఘా బందాలను ఏర్పాటు చేసి విస్తృతంగా తనిఖీలు జరుపుతున్నారు. పలు చోట్ల అక్రమంగా తరలిస్తున్న డబ్బు, మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు.

పవన్ అభివాదం

మోడల్ నియోజకవర్గంగా పిఠాపురం

బహిరంగ సభలో జనసేన అధినేత పవన్‌కళ్యాణ్

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి, పిఠాపురం

పిఠాపురం నియోజకవర్గాన్ని ఆంధ్రప్రదేశ్లోనే అందరూ చెప్పుకునే విధంగా ఒక మోడల్ నియోజక వర్గంగా అభివృద్ధి చేస్తానని జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ అన్నారు. శుక్రవారం ఆయన నియోజకవర్గ పరిధిలోని మూడు మండలాల్లోనూ రోడ్డు షో నిర్వహించారు. అనంతరం పిఠాపురం పట్టణంలోని స్థానిక ఉప్పాడ బస్టాండ్ సెంటర్లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడారు. ఈ ఎన్నికలు ఆంధ్రప్రదేశ్ దిశా, దశను మారుస్తాయన్నారు. కూటమి ప్రభు త్వం అధికారంలోకొస్తే రాష్ట్ర రూపురేఖలను మార్చి చూపుతామన్నారు. ఒక పార్టీని ప్రారంభించి ఆర్థిక బలం, ఎంఎల్ఎలు లేక పోయినా దశాబ్ధ కాలంపాటు నడిపించిన ఘనత తమకే దక్కుతుందన్నారు. ప్రజలు జనసేనను గుండెల్లో పెట్టుకుని నడిపిస్తు న్నారన్నారు. తాన గళం ఒక కులానికి, ప్రాంతం కోసం కాదన్నారు. కులాలను అడ్డుపెట్టుకుని రాజకీయాలు చేసేవాడిని ఏమాత్రం కాదన్నారు. ప్రజలు గెలవడం కోసం తాను స్థాయిని తగ్గించుకున్నాన న్నారు. రాజకీయాల్లోకి వచ్చినప్పుడే ప్రాణభ యం వదిలేశానన్నారు. పిఠాపురంలో వైసిపి పాలనలో అడ్డుగోలుగా మట్టిని తవ్వుకు పోయి రూ.కోట్లు వెనకేసుకున్నారని విమర్శిం చారు. యువతకు ఉద్యోగా వకాశాలు కల్పించ డంలో జగన్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆవేదన వ్యక్తం చేశారు. కాకి నాడ సెజ్‌లో యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా కృషి చేస్తామన్నారు. జనసేన చేస్తున్న పోరాటాల వల్ల జగన్ భయపడుతున్నాడన్నారు. కడుపు మండిన సామాన్యులు భయం వదిలి రోడ్డుపైకొచ్చి జగన్ ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తు న్నారని చెప్పారు. ఎన్ని అవమానాలకు గురైనా మీ గురించే భరిస్తున్నానన్నారు. ఈ రాష్ట్రాన్ని కాపాడడం కోసం ఎంతవరకైనా వెళతానని చెప్పారు. వైసిపి గుండాలు ఎంత బెదిరిం చినా వెనక్కి తగ్గేదిలేదన్నారు. ఈ నియోజక వర్గంలో వైద్యం అందక అనేకమంది పేద రోగులు ఇబ్బందులు పడుతున్న దృశ్యాలను తన కళ్లారా చూశానన్నారు. ప్రతి మండలా నికి ఒక మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. ఉప్పాడ బీచ్ రోడ్డు పార్క్ అభివృద్ధి చేసి చూపిస్తాన న్నారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే తొలుత యువతకు ఉపాధి అవకా శాలు కల్పించడంతోపాటు స్థానిక

2లో..

నేడు పిఠాపురంలో సిఎం సభ

ఏర్పాట్లను పరిశీలించిన ఎస్‌పి

ప్రజాశక్తి - పిఠాపురం

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో చివరి రోజు ప్రచారంలో భాగంగా శనివారం ముఖ్యమంత్రి జగన్ పిఠాపురంలో సభను నిర్వహించనున్నారు. ఏలూరు జిల్లా కైకలూరు నుంచి ఆయన హెలికాప్టర్‌లో బయలుదేరి శనివారం మధ్యాహ్నం పట్టణంలోని స్థానిక ఆర్ఆర్‌బిహెచ్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడామైదానంలో ఏర్పాటు చేసిన హెలీ ప్యాడ్ వద్దకు చేరుకుంటారు. అక్కడ నుంచి రోడ్డు మార్గంలో స్థానిక ఉప్పాడ బస్టాండ్ సెంటర్ వద్ద సభా స్థలికి చేరుకుని ప్రజలను ఉద్దేశించి మాట్లాడతారు. సభ అనంతరం రోడ్డు మార్గంలో హెలీప్యాడ్‌కు చేరుకుని అక్కడ నుంచి తాడేపల్లి చేరుకుం టారు. చివరి ఎన్నికల ప్రచార సభ కావడం, అదికూడా పవన్‌కళ్యాణ్ పోటీ చేసే పిఠాపురంలో జరగడంతో ఈ

2లో..

సిఎం సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎస్‌పి సతీష్‌కుమార్

కార్టూ'నిజం'



శాంతియుత పోలింగ్‌కు సహకరించాలి

పోలింగ్‌కు 48 గంటల ముందు నుంచి 144 సెక్షన్ అమలు

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత

ప్రజాశక్తి రాజమహేంద్రవరం రూరల్

ఎన్నికలు సజావుగా సాగేందుకు రాజకీయ పార్టీలు, అభ్యర్థులు పూర్తి స్థాయిలో సహకారం అందించాలని కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ కె.మాధవీలత విజ్ఞప్తి చేశారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాజమండ్రి పార్లమెంటు నియోజక వర్గానికి పోటీలో ఉన్న అభ్యర్థులు, వారి ప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. మే 11 సాయంత్రం 6 గంటల తరువాత ఎటువంటి ప్రచారాలు నిర్వహించరాదన్నారు. ర్యాలీలు, మైకుల ద్వారా ప్రచారం, సామాజిక మాధ్యమాల్లో, టీవీల్లో, సినిమా థియేటర్లలో ప్రచారాలకు అనుమతులు లేవని స్పష్టం చేశారు. ఇప్పటి వరకు ఇచ్చిన అనుమతులు మే 11వ తేదీ సాయంత్రం వరకు మాత్రమే వర్తిస్తాయని తెలిపారు. ఈ విషయాన్ని అభ్యర్థులు గమనించాలన్నారు. వాహనాలు అనుమతుల కోసం తిరిగి దరఖాస్తు చేసుకోవాల న్నారు. అసెంబ్లీకి పోటీచేసే అభ్యర్థులు అసెంబ్లి పరిధిలో మూడు వాహనాల, పార్లమెంటుకు పోటీచేసే అభ్యర్థులు పార్లమెంటు పరిధిలో 3 వాహనాలు, అసెంబ్లీకి ఒక్కొక్కటి చొప్పున ప్రత్యేకంగా దరకాస్తు చేసుకోవాలి తెలిపారు. అనుమతి తీసుకున్న వాహనంలో కేవలం అభ్యర్థి మాత్రమే తిరగాలని స్పష్టం చేశారు.

జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, పోలింగు కేంద్రానికి 100 మీటర్లు, 200 మీటర్ల దూరం వరకు నిర్దేశించిన మార్గదర్శకాలు కచ్చితంగా పాటించాలని కోరారు. ఓటరు స్లిప్స్ పంపిణీ చెసే విధానంలో ఎటువంటి ప్రచారం చేయరాదన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘించిన సందర్భంలో ఎటు వంటి నోటీసులు ఇవ్వబోమని, బైండోవర్ కేసులు నమోదు చేస్తామన్నారు. ఒక్కసారి ఎన్నికల బైండోవర్ కేసు నమోదు చేస్తే ప్రతి

2లో..

కూటమి అభ్యర్థుల విజయానికి కృషి

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం ప్రతినిధి

సార్వత్రిక ఎన్నికల్లో కూటమి బలపరిచిన అభ్యర్థుల విజయానికి కృషి చేస్తామని అగ్రిగోల్డ్ బాధితుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పురెడ్ల శేషుకుమార్‌రెడ్డి అన్నారు. ప్రెస్ క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ టిడిపి ఎంఎల్‌ఎ అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్ తమను టిడిపి యువనేత నారా లోకేష్ వద్దకు తీసుకు వెళ్ళి సమస్యలు చెప్పుకునే అవకాశం కల్పించారన్నారు. నారా లోకేష్ అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. అగ్రిగోల్డ్ బాధితులను మోసం చేసిన సిఎం జగన్‌ను గద్దెదించి కూటమి బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తామని అన్నారు. సమావేశంలో అగ్రిగోల్డ్ బాధితుల సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

వేగేశ్వరపురంలో వైసిపి ర్యాలీ

తాళ్లపూడి: సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ శుక్రవారం వేగేశ్వరపురం గ్రామ సర్పంచ్ కొమ్మిరెడ్డి పరశురామారావు గ్రామంలో పాదయాత్రగా ర్యాలీ నిర్వహించారు. ఉప సర్పంచ్ మదన్, కె.నారాయణ తదితరులు పాల్గొన్నారు.

నేడు పిఠాపురంలో సిఎం సభ

(మొదటి పేజీ తరువాయి)

సభపై అందరిలోనూ ఆసక్తి నెలకొంది.

ఏర్పాట్లను పరిశీలించిన ఎస్‌పి

పిఠాపురంలో సిఎం జగన్ సభ నేపథ్యంలో ఎస్‌పి సతీష్‌కుమార్ శుక్రవారం ఏర్పాట్లను పరిశీలించారు. స్థానిక ఆర్‌ఆర్‌బిహెచ్‌ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల్లో ఏర్పాటు చేసిన హెలీప్యాడ్‌ను అనంతరం ఉప్పాడ బస్టాండ్ సెంటర్ వద్ద సభా జరిగే స్థలాన్ని పరిశీలించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సభ సజావుగా జరిగే విధంగా పటిష్ట చర్యలు తీసుకోవాలని అధి కారులను ఆదేశించారు. ఆయన వెంట అదనపు ఎస్‌పి ఎం జెవి.భాస్కరరావు, ఎఆర్ అదనపు ఎస్‌పి డి.సత్యనారా యణ, డిఎస్‌పి కె.హనుమంతరావు, ట్రైనీ ఎస్‌పిలు, అధికా రులు, సిఐ శ్రీనివాసు, ఎస్‌ఐ మురళీమోహన్ తదితరులు ఉన్నారు.

13న వేతనంతో కూడిన సెలవు

ప్రజాశక్తి-అమలాపురం

ఎపిలో ఓటు హక్కు కలిగి యానాం ప్రాంతంలోని వివిధ వాణిజ్య మరియు పారిశ్రామిక సంస్థలలో పనిచేస్తున్న ప్రయివేటు ఉద్యోగులు, కార్మికులకు మే 13న వేతనంతో కూడిన సెలవును ప్రకటిస్తూ యానాం ప్రాంతీయ పరిపాలన అధికారి ఆర్ మౌనిసామి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. మే 13న జరిగే లోక్ సభ, ఆంధ్ర ప్రదేశ్ శాసనసభ ఎన్నికల్లో పాల్గొనేందుకు ఈ అవకాశాన్ని కల్పిస్తున్నట్టు ఆయన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

టెన్త్ విద్యార్థులకు సత్కారం

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

భీమనపల్లి జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో పదో తరగతి ఫలితాల్లో మొదటి మూడు స్థానాలు సాధించిన విద్యార్థులను ఆ పాఠశాలలో శుక్రవారం సత్కరించారు. హెచ్‌ఎం నూకల సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రతిభ చూపిన విద్యార్థులు బేసి మాధవి(581) ప్రథమ, కరాటం నాగ పల్లవి(578) ద్వితీయ, మానే జయ భార్గవి(577), వాటి జ్ఞాన శివ సాయి నాగశ్రీ(577) తృతీయ స్థానాలు సాధించారు. కార్యక్రమంలో పీడీ కామన మధుసూదన రావు, ఉపాధ్యాయులు గ్రామస్తులు పాల్గొన్నారు.

జవహర్ వాకర్స్ క్లబ్ ఆర్థిక సాయం

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

అనారోగ్య సమస్యతో బాధపడుతున్న బాధితురాలికి జవహర్ వాకర్స్ కబ్ తరపున శుక్రవారం ఆర్థిక సాయం అందజేశారు. వివరాలుఇ వి.. రాజమహేంద్రవరం రైల్వే స్టేషన్ లో వాటర్ బాటిల్స్ విక్రయించే గంప కుమార స్వామి కుమార్తె అయిన ప్రత్యక్ష వర్ధినికి బోన్‌మేరో ట్రాన్స్‌ప్లాంటేషన్ అవసరం అని దానికి చాలా ఖర్చు అవుతుందని క్లబ్ సభ్యుల దష్టికి వచ్చింది. దీని నిమిత్తము క్లబ్ సభ్యుల నుండి విరాళం సేకరించారు. సభ్యుల నుంచి విరాళం మరియు జవహర్ వాకర్స్ క్లబ్ నిధుల నుంచి రూ.లక్ష విరాళం శుక్రవారం ఆపరేషన్ ఖర్చుల నిమిత్తం బాధితురాలి తండ్రి గంప కుమార స్వామికి అందజేశారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు వి. సత్యనారాయణ, సెక్రటరీ మూర్తి, యోగా గురువు శెట్టి, ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ, రాఘవరెడ్డి, ఇతర కమిటీ సభ్యులు పాలొన్నారు.

అగ్ని ప్రమాదంలో తాటాకిల్లు దగ్ధం

ప్రజాశక్తి-ఆలమూరు

మండలంలోని మడికి శివారు నాగులపేటలో శుక్రవారం ఉదయం జరిగిన అగ్ని ప్రమాదంలో తాటాకిల్లు దగ్ధమైనట్లు స్థానికులు తెలిపారు. గొంపా మాలిబాబు, కొండమ్మ దంపతులు తమ ఇద్దరు పిల్లలతో తాటాకు ఇంటిలో నివాసం ఉంటుండగా శుక్రవారం ఉదయం విద్యుత్ వైర్ల నుండి ఏర్పడిన మంటలతో ఇల్లు ఒక్కసారిగా కాలిబూడిద అయినట్లు తెలిపారు. ఇంటిలో ఉన్న వంట సామగ్రి, దుస్తులు, సైకిళ్ల, ద్విచక్ర వాహనంతో పాటు అన్ని కాలి బూడిద అవ్వడంతో సుమారు రూ.లక్ష ఆస్తి నష్టం సంభవించినట్లు వారు తెలిపారు. మంటలు పక్కనున్న గృహాలకు వ్యాప్తి చెందకుండా స్థానికులు కట్టడి చేయగలిగారు. తక్షణమే స్పందించి బాధితులకు ప్రభుత్వ సాయాన్ని అందించి ఆదుకోవాలని స్థానికులు కోరారు.

పోలింగ్ నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు

రామచంద్రపురం : మే 13న జరిగే ఎన్నికల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేసినట్లు స్థానిక ఆర్‌డిఒ, రిటర్నింగ్ అధికారి ఎస్.సుధా సాగర్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు.

మందకృష్ణ మాదిగను విమర్శించడం తగదు

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

ఎస్‌సి వర్గీకరణ కోసం పోరాటం చేస్తున్న ఎమ్‌ఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగను ఎం ఎల్ సి బొమ్మి ఇజ్రాయిల్ విమర్శించడం తగదని ఎమ్‌ఆర్‌పిఎస్ టిడిపి నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉప్పలగుప్తం పంచాయితీ పెద్దూరులో శుక్రవారం టిడిపి ఎస్‌సి సెల్ అమలాపురం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి వంగలపూడి నరసింహామూర్తి అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశంలో ఎమ్‌ఆర్‌పిఎస్ మండల అధ్యక్షుడు సత్తాల దుర్గారావు నాయకులు మాట్లాడారు.

FORMAT –C1

(For Candidate to publish in newspapers, TV)

Declaration about criminal cases:

(As per the Judgment dated 25th September 2018 of the Hon'ble Supreme Court in W.P.(Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India and Anr)

Name and address of candidate : **BHANU CHANDAR KURUVELLA**

Name of political party : **INDEPENDENT**

(Independent Candidate should write "Independent" here)

Name of Election : **HOUSE OF PEOPLE**

*Name Constituency : **08-RAJAHMUNDRY, PARLIAMENTARY CONSITUENCY**

I, **BHANU CHANDAR KURUVELLA** (name of candidate), S/o. Naga Bhushanam, age 39 years, R/o.House No. 104-9-57, D6, Siva Kesava Apartments, Near Shelton Hotel, Santhipuram-2, Rajamahendravaram, E.G.District., A.P., a candidate for the Above mentioned election,declare for public information the Following Details about my criminal Antecedents.

(A) Pending criminal cases

Sl. No	Name of Court	Case No. and dated	Status of case(s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1	Not Known	Crime No. 227/2023 of III Town L & O.P.S. Rajamahendravaram	Under Investigation	Under Section 341, R/w 149, I.P.C. & Caused obstructions to the public created Traffic jam for two hours
2	In the Court of the 1st Addl. Judicial Magistrate of 1st Class, Rajamahendravarm	Crime No. 206/2023 of Gokavaram P.S.	Under Investigation	Under Section 353, R/w 34 I.P.C. & Erected statue of Dr. B.R.Ambedkar without taking permission

(B) DETAILS ABOUT CASES OF CONVICTION FOR CRIMINAL OFFENES

Sl. No	Name of Court & date (s) of Order (s)	DESCRIPTION OF OFFENCE(S) & PUNISHMENT IMPOSED	MAXIMUM PUNISHMENT INPOSED
1	NIL	NIL	NIL

CHANGE OF NAME

I, **NARUKULA SUBBARAO** S/o. NARUKULA SURYANARAYANA, D. No. 5-199, Ulavalavari street, Ryali, Atreyapuram Mandal, Dr. B. R. Ambedkar Konaseema District, A.P, 533236. I have changed my name from **NARKULA SUBBARAO** (old name) to **NARUKULA SUBBARAO** (new name). Hence forth Iam being called **NARUKULA SUBBARAO** S/o. NARUKULA SURYANARAYANA, for all purposes.

మహారాజశ్రీ తణుకు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు

E.P. No. 68/2023 in
O.S. No. 492/2019

Between:

బరువు నాగేశ్వరరావు ***...Petitioner/ D.Hr***

అండ్

గుడాల లక్ష్మి అనే శ్రీలక్ష్మి ***...Respondent/J.Dr***

To:

గుడాల లక్ష్మి అనే శ్రీలక్ష్మి, భర్త: సాయి రాంబాబు, తండ్రి: కడలి కృష్ణమూర్తి, డోర్ నెంబర్ 14-96, ఉండ్రాజవరం గ్రామం, ఉండ్రాజవరం మండలం, తణుకు డీ.ఎం.సీ.

పై నెంబరు గల పిటిషన్‌లో D.Hr కోర్టు ద్వారా మీకు నోటీసును పంపించి ఉన్న మీరు తీసుకోకుండా ఎవైడ్ చేస్తున్నందున సబ్‌స్టిట్యూట్ సర్వీస్ ద్వారా నోటీసు మీకు తెలియపరచుచున్నందున మీరు పై నెంబరు పిటిషన్ వాయిదా **25-06-2024వ తేదీన ఉదయం 10.30లకు** స్వయంగా గాని లేదా మీ తరుపున అడ్వకేట్ గారు ద్వారా గాని కోర్టుకు హాజరై తమ ఆక్షేపణలు తెలియపరచుకొనవచ్చును. లేనియెడల సదరు గౌరవ న్యాయస్థానం వారు ఏకపక్షంగా తీర్మానము చేయుదురు అని ఇందు మూలంగా తెలియజేయడమైనది.

తణుకు **కామన మునిస్వామి,** అడ్వకేట్
ది.08-5-24 తణుకు, సెల్: 9441447403

శాంతియుత పోలింగ్‌కు సహకరించాలి

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నికల్లో ఆయా పరిణామాలు ఎదుర్కొనక తప్పదని స్పష్టం చేశారు. ఎన్నికల ఫలితాలకు సంబంధించి ముందస్తుగా రాజకీయ పార్టీల ఎగ్జిట్ పోల్స్ నిర్వహించరాదని, మార్చి 16 నుంచి జూన్ 6వ తేదీ వరకు ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లో ఉంటుందని తెలిపారు. పోలింగ్ కేంద్రానికి సంబంధించి ఒక పోలింగ్ ఏజెంట్, ఇద్దరు రిలీవర్లను నియమించుకోవచ్చని తెలిపారు. పోలింగ్ కేంద్రంలోకి మొబైల్ ఫోన్లు అనుమతి లేదని, తగిన గుర్తింపు కార్డు ఉన్న వారిని మాత్రమే పోలింగ్ కేంద్రంలోకి అనుమతిస్తామని తెలిపారు. పోలింగ్ ఏజెంట్లకు గుర్తింపు కార్డు ఆయా ప్రిసైడింగ్ అధికారులు అందజేస్తారన్నారు. ఫారం 10 చూపించిన వారిని పోలింగ్ కేంద్రంలోకి అనుమతిస్తారన్నారు. ఒక్క సారి ఒక్కరికే లోపలకి అనుమతి ఉంటుందని తెలిపారు. పోలింగ్ కేంద్రాల బయట లోపల వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

పోలింగ్ ముగిసే సమయానికి 48 గంటల ముందు నుంచి ఎలక్ట్రానిక్ మీడియాలో ఎటువంటి రాజకీయ ప్రకటనలు జారీ చేయకూడదని వార్త పత్రికల్లో ఈ నెల 12, 13 తేదీల్లో రాజకీయ ప్రయోజనాల కోసం ప్రచురించదలచిన ప్రకటనలపై ఎంసిఎంసి కమిటీ అనుమతి తప్పనిసరి అని తెలిపారు. మీడియా సంస్థలు అనుమతి లేని ప్రకటనలు ప్రచురించరాదన్నారు. పోలింగ్ అనంతరం ఇవిఎంలను నన్నయ్య యూనివర్సిటీలోని రిసెప్షన్ కేంద్రం వద్దకు తరలిస్తామన్నారు. అనంతరం ఆయా నియోజక వర్గాల స్ట్రాంగ్ రూమ్‌లలో భద్ర పరుస్తామన్నారు. మే 14న ఉఏదయం ఎన్నికల సాధారణ పరిశీలకులు సమక్షంలో స్క్రూట్నీ చేస్తామన్నారు. ఎన్నికల ప్రచారం కోసం వచ్చిన బయట వ్యక్తులు 48 గం టలు ముందు తప్పనిసరిగా జిల్లా వదలి వెళ్లాలన్నారు. ఉల్లంఘనకు పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు. ఓటర్లను ప్రలోభపెట్టేందుకు ప్రయత్నిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. సమావేశంలో డిఆర్‌ఒ జి.నరసింహులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు బుర్ర రామచంద్రరావు, ఎస్‌ఎస్.మూర్తి, సిహెచ్.మణికృష్ణ, గూడూరి భారతిరాణి, అభ్యర్ధుఉ కె.భానుచందర్, ఎస్.రాఘవేంద్రరావు, ఎస్.మోహన్‌రావు, బివి.శ్రీరామ మూర్తి, జె.బాల నవీన, ఏజెంట్లు పి శ్రీనివాసులు, వైవిఎస్ శ్యామల, డి. ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

మోడల్ నియోజకవర్గంగా పిఠాపురం

రైతాంగాన్ని ఆదుకుంటామన్నారు. ఓటుకి రూ. 5 వేలు నుంచి రూ.1 లక్ష పంచినా తీసుకుని జనసేనకే ఓటు వేయాలని కోరారు. ఈ సభలో టిడిపి ఇన్‌ఛార్జి ఎస్‌విఎస్‌ఎన్.వర్మ, కాకినాడ పార్లమెంటు జనసేన అభ్యర్థి ఉదయ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

FORMAT –C1

(For Candidate to publish in newspapers, TV)

Declaration about criminal cases:

(As per the Judgment dated 25th September 2018 of the Hon'ble Supreme Court in W.P.(Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India and Anr)

Name and address of candidate : **KONDETI CHITTIBABU**
S/o. Nageswara Rao, Resident of D.No. 5-136, B.S.Murthy Road, Nagaram (V), Mamidikuduru Mandal, Dr. B.R.Ambedkar Konaseema Dist, A.P - 533247.

Name of political party : **INDIAN NATIONAL CONGRESS**
Name of Election : **General Assembly Elections - 2024**
*Name Constituency : **46 - Gannavaram (SC), Assembly Constituency**

I, **KONDETI CHITTIBABU** (NAME of CANDIDATE), A CANDIDATE for the Above mentioned election,declare for public information the Following Details about my criminal Antecedents.

(A) Pending criminal cases

Sl. No	Name of Court & date(s) of order(s)	Case No. and dated	Status of case(s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1	Not Applicable	Not Applicable	Not Applicable	Not Applicable
2	Not Applicable	Not Applicable	Not Applicable	Not Applicable
3	Not Applicable	Not Applicable	Not Applicable	Not Applicable

(B) DETAILS ABOUT CASES OF CONVICTION FOR CRIMINAL OFFENES

Sl. No	Name of Court & date (s) of order(s)	Description of office(s) & Punishment imposed	Maximum Punishment Impose
1.	Judicial Megistrate of First Class - Razole 11-08-2004 1 st ADDL SESSIONS JUDGE RAJAHMUNDRY on 20-2-2006	TWO YEARS OF R.I & FINE OF RS.2,000/- FOR SEC.403. AND THREE YEARS OF R.I & FINE OF RS.3,000/- FOR SEC.420 IPC.	CRIMINAL APPEAL NO. 143/2004 THE SAID APPEAL DISPOSED BY 1 st ADDL SESSIONS JUDGE RAJAHMUNDRY ON 20-2-2006 AND DIRECTED THE APPELLANT BE RELEASED UNDER SECTION 4 (1) OF P.O. ACT AND EXECUTING BOND FOR Rs.25,000/- WITH TWO SURITIES EACH IN A LIKE SUM AND RECEIVE THE SENTENCE WHEN CALLED UPON DURING A PERIOD OF 3 YEARS AND MEAN TIME KEEP UP PEACE AND GOOD BEHAVIOUR, BY CONCIDERING CHARACTER AND ANTECEDENTS REPORTED BY A.D.P.O AND FINE AMOUNT PAID BY THE APPELLANT ORDER TO BE REFUNDED AFTER EXPIRY OF APPEAL TIME. ACCORDINGLY THE CASE WAS DISPOSED OF.

క్రైం వార్తలు

విద్యుత్ షాక్‌తో ఒకరు మృతి

ప్రజాశక్తి-తాళ్లపూడి, గోపాలపురం

మండలంలోని అన్నదేవరపేటలోని పామాయిల్ తోటలో ఒక కార్మికుడు విద్యుత్ షాక్‌తో మృతి చెందినట్టు ఎస్ఐ శ్యామ్ తెలిపారు. ముళ్ళపూడి రత్నాజీకి చెందిన పామాయిల్ తోటలో గోపాలపురం మండలం భీమోలు గ్రామానికి చెందిన వసంతాడ రాంబాబు (32) భార్య నాగమణితో కలిసి ఐరన్ పైపుతో ఆయిల్ గెలలు కోస్తుండగా ఎలక్ట్రికల్ వైరు తగిలి రాంబాబు విద్యుత్ షాక్‌కు గురయ్యాడు. అతడిని గోపాలపురం ప్రభుత్వాసుపత్రికి తరలించగా అప్పటికే రాంబాబు మృతి చెందాడని భార్య నాగమణి ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నట్టు తెలిపారు.

వైసిపి కార్యకర్తపై దాడి

ప్రజాశక్తి-రాజోలు

విశేశ్వరాయపురంలో వైసిపి కార్యకర్తపై జనసేన, టిడిపి నాయకులు దాడి చేశారని వైసిపి నాయకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. జిల్లెళ్ళ గౌతమ్ అనే యువకుడు విశేశ్వరాయపురం అంబేద్కర్ విగ్రహం సమీపంలో వైసిపి జెండా పట్టుకుని నిలబడి ఉండగా అటుగా ర్యాలీగా వెళ్తున్న కూటమి కార్యకర్తలు మా ఎదురుగా వైసిపి జెండాతో తిరుగుతావా అంటూ ఆగ్రహంతో మూకుమ్మడిగా దాడి చేశారని స్థానికులు తెలిపారు. దాడిలో గాయపడి అపస్మారక స్థితిలో ఉన్న గౌతమ్‌ను స్థానికులు రాజోలు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చారు. చికిత్స పొందుతున్న గౌతమ్‌ను ఎంఎల్‌ఎ రాపాక వరప్రసాదరావు, గొల్లపల్లి సూర్యారావు, బొంతు రాజేశ్వరరావు, రాజోలు సర్పంచ్ రేవు జ్యోతి, నాయకులు పాటి శివ, తెన్నేటి కిషోర్, గొల్లపల్లి శ్రీధర్ పరామర్శించారు.

కాలువలోకి దూసుకెళ్లిన ఆటో

కాలువలోకి దూసుకెళ్లిన ఆటో

ప్రజాశక్తి-ఆత్రేయపురం

ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి అదుపు తప్పి పంట కాలువలోకి ఆటో దూసుకుపోయిన సంఘటన లొల్ల లాకుల సమీపంలో శుక్రవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని లొల్లలాకుల సమీపంలో శుక్రవారం ఆత్రేయపురం రేవు నుంచి లొల్ల లాకులవైపు వెళుతున్న ప్రయాణికుల ఆటో అదుపుతప్పి మధ్య డెల్టా కాలువలోకి దూసుకెళ్లింది. దీంతో కాలువలో నీటిమట్టం తక్కువగా ఉండడంతో అందులో ఉన్న ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. ఎవరికీ ఎటువంటి గాయాలు కాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

స్వాధీనం చేసుకున్న మద్యంతో పోలీసులు

మద్యం స్వాధీనం : ముగ్గురు అరెస్టు

ప్రజాశక్తి - తాళ్లరేవు, గోపాలపురం

మండలం గాడిమొగ పంచాయతీ పెదవలసల గ్రామంలో స్టేట్ టాస్క్ ఫోర్స్ నిర్వహించిన దాడుల్లో 40 కేసుల మద్యం స్వాధీనం చేసుకుని ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేశారు. టాస్క్‌ఫోర్స్ అధికారులు సత్యనారాయణ, సిబ్బంది, సెబ్ ఎస్ఐ చిట్టిబాబు చేసిన సోదాల్లో పెదవలసల గ్రామానికి చెందిన మల్లాడి మురళీకృష్ణ, మల్లాడి నూకరాజును అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు.

గోపాలపురం మండలంలోని వెంకటాయపాలెం గ్రామంలో శుక్రవారం నిర్వహించిన దాడుల్లో 12 మద్యం సీసాలతో ఒక వ్యక్తిని అరెస్ట్ చేసినట్టు ఎస్ఇబి సిఐ కె.స్వామి తెలిపారు. ఈ దాడుల్లో ఎస్‌క్మి పి.సుధీర్, సిబ్బంది పాల్గొన్నారని తెలిపారు.

కూటమి గెలుపుతో శాంతిభద్రతల రక్షణ

ప్రజాశక్తి-కాకినాడ

సమావేశంలో మాట్లాడుతున్న కూటమి నేతలు

టిడిపి, బిజెపి, జనసేన పార్టీల కూటమి తరపున పోటీ చేస్తున్న అభ్యర్థులను గెలిపిస్తే కాకినాడలో తిరిగి ప్రశాంత వాతావరణం నెలకొంటుందని ఆ పార్టీ నేతలు పేర్కొన్నారు. కాకినాడలో ప్రస్తుత సిటీ ఎంఎల్‌ఎ ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి అరాచక పాలనకు చరమగీతం పలకాలన్నారు. అందుకు ఈ నెల 13న ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని వారు కోరారు. శుక్రవారం కాకినాడలోని ఒక హోటల్లో టిడిపి, బిజెపి జనసేన కూటమికి చెందిన నేతలు మాజీ ఎంఎల్‌ఎ టివి.రామారావు, నల్లం శ్రీనివాస్, గట్టి సత్యనారాయణ, మాకిరెడ్డి భాస్కర్ గణేష్, గుత్తుల రమణ విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాకినాడలో కూటమి అభ్యర్థులను గెలిపించాలని ఎటువంటి అన్యాయం, అక్రమాలు, భూకబ్జాలు జరగమని హామీ ఇచ్చారు. నగర ప్రజలకు మౌలిక వసతులు కల్పన, కాకినాడ పోర్టు అభివృద్ధి, డ్రైనేజీ తాగునీటి సమస్యలు లేకుండా ఇబ్బందులను పరిష్కరిస్తామని చెప్పారు. కాకినాడలో ఎంఎల్‌ఎ ద్వారంపూడి కుటుంబాలు దౌర్జన్యానికి కాకినాడ ప్రజలు అడ్డుకట్ట వేయాలని ఓటును వినియోగించాలని రామారావు, శ్రీనివాస్, సత్యనారాయణ, గణేష్, రమణ సూచించారు.

పి.చామవరంలో కూటమి ప్రచారం

ప్రజాశక్తి- రౌతులపూడి

మండలంలోని పి.చామవరంలో జనసేన, టిడిపి కూటమి నేతలు శుక్రవారం ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లోని పలు నివాసాలకు వెళ్లి కూటమి మేనిఫెస్టో కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. ఎంపీ అభ్యర్థి ఉదయ శ్రీనివాస్, ప్రత్తిపాడు ఎంఎల్‌ఎ అభ్యర్థి సత్య ప్రభను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సింహాద్రి పెదబాబు, కరణం సుబ్రహ్మణ్యం, నాగు ఉన్నారు.

'మా ఇంట్లో ఓట్లు అమ్మబడవు'

ప్రజాశక్తి - తాళ్లరేవు

ఓట్లు అమ్మబడవు అని బోర్డు పెట్టిన రాజబాబు

నోటు తీసుకుని ఓటు వేసే ఈ కాలంలో మా ఇంట్లో ఓట్లు అమ్మబడవు అని పలువురు ప్రజాస్వామ్యవాదులు డబ్బిచ్చి ఓట్లు కొనడాన్ని తిరస్కరిస్తున్నారు. రాజకీయ పార్టీల్లో మంచి ప్రజా ప్రతినిధిని ఎన్నుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది ఉందని సిపిఎం నాయకులు వల్లు రాజబాబు పిలుపునిచ్చారు. ఓటుకు నగదు తీసుకోవడం వల్ల ప్రజలకు ప్రశ్నించే తత్వం పోతుందన్నారు. ఆయన ఇంటి వద్ద 'మా ఇంటిలో ఓట్లు అమ్మబడవు' అని బోర్డు పెట్టారు.

మాధవపట్నంలో దొరబాబు ప్రచారం

ప్రజాశక్తి- సామర్లకోట

మండలంలోని మాధవపట్నంలో శుక్రవారం వైసిపి పెద్దాపురం ఎంఎల్‌ఎ అభ్యర్థి దవులూరి దొరబాబు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాజీ ఎంపిపి మేడిశెట్టి వీరభద్రం, గ్రామ సర్పంచ్ మేడిశెట్టి సుగుణమ్మ దంపతుల ఆధ్వర్యంలో మహిళలు దొరబాబుకు హారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా దొరబాబు మాట్లాడుతూ స్థానికుడినైనా తనకు సిఎం జగన్ మోహన్ రెడ్డి ఎంఎల్‌ఎగా పోటీ చేసే అవకాశం కల్పించారన్నారు.

సుబ్బాయమ్మపేటలో నెహ్రూ..

ప్రజాశక్తి-గండేపల్లి

మండలంలోని సుబ్బాయమ్మపేటలో శుక్రవారం జనసేన పార్టీ ఇన్‌ఛార్జి తుమ్మలపల్లి రమేష్‌తో కలిసి టిడిపి అభ్యర్థి జ్యోతుల నెహ్రూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు పోతుల మోహన్ రావు, మాజీ సర్పంచ్ బొండా శ్రీనుబాబు, గొల్లవిల్లి అప్పలరాజు, గొల్లవిల్లి రాజు, బండా శ్రీను పాల్గొన్నారు.

13న యానాం ఉద్యోగులకు సెలవు

ప్రజాశక్తి-కాకినాడ

ఆంధ్రప్రదేశ్‌లో ఓటు హక్కు ఉండి యానాంలో పని చేస్తున్న ఉద్యోగులకు ఈ నెల 13న ఓటు హక్కు వినియోగించుకునేందుకు యానాం అడ్మినిస్ట్రేట్ అధికారి సెలవు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్టు కాకినాడ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జె.నివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పార్లమెంటు, అసెంబ్లీ స్థానాలకు యానాంలో విధులు నిర్వర్తిస్తూ కాకినాడ జిల్లాలో ఓటు హక్కు కలిగిన ఉద్యోగులు మే 13న తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన కోరారు.

This may be published in newspapers and TV from the day following the last date for withdrawal of candidate and up to two days before the date of poll

FORMAT-C1

(For Candidate to publish in newspapers, TV)

Declaration about criminal cases:

(As per the judgment Dt.25-09-2018 of the Hon'ble Supreme Court in W.P.(Civil) No.536 of 2011 (Public Interest Foundation & Others Vs Union of India and other)

Name and Address of Candidate: AITHABATHULA SUBHASHINI
W/O.KUMAR SINGH, D.No.5-4-58/12,
Surya Nagar,Amalapuram Municipality,
Dr.B.R.Ambedkar Konaseema District, A.P.533201

Name of the Political Party: INDIAN NATIONAL CONGRESS PARTY

(Independent candidate should write "Independent" here)

Name of the Election: GENERAL ELECTIONS-2024

Name of the Constituency: 44- AMALAPURAM ASSEMBLY CONSTITUENCY (S.C.)

I, AITHABATHULA SUBHASHINI, a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents

(A) Pending criminal cases.

S.No.	Name of the Court	Case No. and Status of Case(s)	Section(s) of Acts concerned and brief description of Offence(s)
1	A.J.F. C. Magistrate-Amalapuram	Cr.No.44/2023, Uppalaguptam P.S. Dr.B.R.A.Konaseema District.	U/S.341, 143 r/w 149 I.P.C. 1.Wrongful restraint(349 I.P.C) 2.Member of Unlawful Assembly (143 I.P.C) 3.Member of Unlawful assembly to commit an offence (149 I.P.C)

(B) DETAILS ABOUT CASES OF CONVICTION FOR CRIMINAL OFFENCES

S.No	Name of Court & Date(s) of Order(s)	Description of Offence(s) & Punishment imposed	MAXIMUM PUNISHMENT IMPOSED
1	Not Applicable	Not Applicable	Not Applicable

In the case of election to council of states or election to legislative council by MPs, mention the election concerned in place of name of constituency.

Sd/ AITHABATHULA SUBHASHINI
44- AMALAPURAM ASSEMBLY CONSTITUENCY (S.C.)

FORMAT –C1

(For Candidate to publish in newspapers, TV)

Declaration about criminal cases:

(As per the Judgment dated 25th September 2018 of the Hon'ble Supreme Court in W.P.(Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India and Anr)

Name and address of candidate : **VARASALA SATYANARAYANA,** S/o. Narasimha Rao, D.No. 11-109, Chintalacheruvu, Challapalli Village, Uppalaguptam Mandal, Dr. BR Ambedkar Konaseema District-533213

Name of political party : **INDEPENDENT**

(Independent Candidate should write "Independent" here)

Name of Election : **GENERAL ELECTION-2024 (APLA)**

*Name Constituency : **44-AMALAPURAM (SC) ASSEMBLY CONSITUENCY**

I, **VARASALA SATYANARAYANA** (name of candidate), a candidate for the Above mentioned election,declare for public information the Following Details about my criminal Antecedents.

(A) Pending criminal cases

Sl. No	Name of Court	Case No. and dated	Status of case(s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1	Hon'ble 2nd Addl. District & Sessions Judge, Amalapuram	Cr. No. 159/2022	Case is pending now as no charge sheet filed by the Amalapuram Taluk Police Station	U/s 306, 384 r/w 511, 509 IPC 3(1) 9r)(8), 3) (va) of SCS and STS (POA) Amendment Act-2015 (1/16)
2	Hon'ble 1st Class Magistrate, Kothapeta	CC. No. 583/2017	The case is in trail (pending)	U/S 138 N I Act

(B) DETAILS ABOUT CASES OF CONVICTION FOR CRIMINAL OFFENES

Sl. No	Name of Court & date (s) of Order (s)	DESCRIPTION OF OFFENCE(S) & PUNISHMENT IMPOSED	MAXIMUM PUNISHMENT INPOSED
NIL	NIL	NIL	NIL
NIL	NIL	NIL	NIL
NIL	NIL	NIL	NIL

*In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ముమ్మర ప్రచారం

ఎన్నికలప్రచార రథంపై మాట్లాడుతూ తోట నరసింహం

తిరుమలాయపాలెంలో వైసిపి అభ్యర్థి 'తోట' రోడ్ షో

ప్రజాశక్తి-గోకవరం

మండలంలోని తిరుమలయపాలెం గ్రామంలో జగ్గంపేట నియోజకవర్గం వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి తోట నరసింహం శుక్రవారం రోడ్ షో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూగడిచిన ఐదేళ్ల విశ్వసనీయతకు కేరాఫ్ అడ్రస్ గా నిలిచిన వైసిపికి రానున్న సార్వత్రిక ఎన్నికలలో పట్టం కట్టాలని ఓటర్లను కోరారు. సిఎం వైఎస్.జగన్ పాలనపై ప్రజలు పూర్తి విశ్వాసంగా ఉన్నారనన్నారు. పేదలకు మేలు జరుగుతుంటే చంద్రబాబు జీర్ణించుకోలేకపోతున్నారని విమర్శించారు. పేదలకు అందవలసిన జగనన్న విద్యా దీవెన, ఇబిసి నేస్తం, వైఎస్ఆర్ చేయూత వంటి పథకాల సొమ్ము లబ్ధి దారులకు అందకుండా అడ్డుకున్నారని ఆరోపించారు. రానున్న ఎన్నికలలో టిడిపి కూటమికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. 2014 అసెంబ్లీ ఎన్నికల్లో ప్రకటించిన మేనిఫెస్టోలో ఒక హామినీ కూడా నెరవేర్చని చంద్రబాబు మళ్లీ ఇప్పుడు అమలు చేయలేని హామీలతో ప్రజలను తప్పుదోవ పట్టించడానికి చూస్తున్నారన్నారు.. ప్రజలు సంక్షేమం కోసం, రాష్ట్రాభివద్ధి కోసం వైసిపి ప్రభుత్వం తిరిగి వచ్చే విధంగా, ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. గత ఐదేళ్ల లో సంక్షేమం, అభివృద్ధి అంటే ఏంటో జగన్ చూపించారని, మరొక అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకుల కార్యకర్తలు పాల్గొన్నారు.

సత్యానందరావు సతీమణి ప్రచారం

ప్రచారం చేస్తున్న బండారు కమలారాణి

కొత్తపేట: కూటమి బలపరిచిన కొత్తపేట నియోజకవర్గ టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి బండారు సత్యానందరావు మద్దతుగా ఆయన సతీమణి బండారు కమలారాణి పలుచోట్ల శుక్రవారం ఎన్నికల ప్రచా రం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో పలుచోట్ల మహిళా ఓటర్లను కలిసి సత్యానందరావును గెలిపించాలని కోరారు కార్యక్రమం రెడ్డి అనంత కుమారి ల తో పాటు పలువురు మహిళలు పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థుల విజయానికి కృషి

అమలాపురం రూరల్ : సార్వత్రిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని జిల్లా ఎమ్ఆర్పిఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుమర్తి మోహన్ మాదిగ అన్నారు. ఆయన ఆధ్వర్యంలో శుక్రవారం అల్లవరం మండలంలో కోడ్రుపాడు, సీతారాంపేట, గూడాల, గూడాల గురువు, వీరం చెరువు, ఇమ్మిడివరప్పాడు, ఎంట్రుకోన, దేవగుప్తం, గోడి గ్రామాల్లో ప్రచారం చేశ్శారు. ప్రచారంలో ఎమ్మార్పిఎస్ అమలాపురం నియోజవర్గం ఇంచార్జ్ మందా రామకృష్ణ మాదిగ, ఎమ్ఆర్పిఎస్ అల్లవరం మండలం అధ్యక్షులు యార్లగడ్డ రామకృష్ణ మాదిగ, ఎమ్ఆర్పిఎస్ నాయకులు మడికి రవి వర్మ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

ప్రచారంలో పాల్గొన్న ఎమ్ఆర్పిఎస్ నాయకులు

ప్రజాశక్తి- కొవ్వూరురూరల్/కొవ్వూరు

మండలంలోని కాపవరం గ్రామంలో ఉదయం శుక్రవారం ఇంటింటా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ార్టీ అభ్యర్థి అరిగెల అరుణ్ కుమారి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో కరపత్రాలను ఓటర్లకు అందించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకొస్తే రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ, మహాలక్ష్మి పథకం కింద మహిళలకు సంవత్సరానికి రూ.లక్ష, ప్రతి నెలా 1వ తేదీన రూ.8333 మీ ఖాతాలో జమ, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టం ద్వారా రూ.400 ఇస్తామని, కేంద్రంలో

చాగల్లులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ప్రచారం

రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయితే కేంద్ర ప్రభుత్వ నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు 30 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని, రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తామని, ఇల్లు కట్టుకునే ప్రతి ఒక్కరికీ రూ.5లక్షలు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 9 గ్యారెంటీ ల గురించి ఓటర్లకు వివరించారు. మీ యొక్క అమూల్యమైన ఓటును హస్తం గుర్తుకే వేసి మాకు ఒక అవకాశాన్ని ఇస్తే కేంద్రంలో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయిన వెంటనే మన రాష్ట్రానికి ప్రత్యేక హోదా కల్పిస్తామని తెలిపారు. దీనిని ప్రతి ఒక్కరూ గమనించి మీ యొక్క ఓట్లను రాజమహేంద్రవరం పార్లమెంట్ అభ్యర్థి అయిన గిడుగు రుద్రరాజుకు, కొవ్వూరు అసెంబ్లీ అభ్యర్థి అయిన అరుణ్ కుమారి అనే తనకు రెండు ఓట్లను హస్తం గుర్తుపై వేసి మమ్మల్ని గెలిపించాలన్నారు. అరుణ కుమారి వెంట తూర్పుగోదావరి జిల్లా ఉపాధ్యక్షులు కొణిదల శ్రీనివాసరావు, చాగల్లు మండల అధ్యక్షులు బొనిగే రాంబాబు, పిసిసి కార్యవర్గ సభ్యులు గడ్డం సాయిబాబా, కాపవరం కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిధర్, అరిగెల శ్రీను రాజు, రవి, సిపిఎం మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చాగల్లు రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే యువజన అమలు

కాపవరంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అరుణకుమారి ప్రచారం

చేయాలంటే ఇండియా కూటమి అభ్యర్థులకు ఓటేసి గెలిపించాలని రాజమహేంద్రవరం కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గిడుగు రుద్ర రాజు అన్నారు. చాగల్లులో కొవ్వూరు నియోజక వర్గ్ ఎంఎల్ఎ అభ్యర్థి అరిగెల అరుణ కుమారితో పాటు శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. చ చాగల్లు లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాలకుర్తి ప్రభాకర చౌదరి నివాస గృహం లో కార్యకర్తలు నాయకుల తోసమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో పాలకుర్తి మణి తదితరులు పాల్గొన్నారు .

చిన కొత్తలంకలో 'దాట్ల' ప్రచారం

ప్రజాశక్తి-ముమ్మిడివరం

మండలంలోని చిన్న కొత్తలంక గ్రామంలో శుక్రవారం కూటమి బలపరిచిన ముమ్మిడివరం నియోజకవర్గ టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థ్ దాట్ల సుబ్బరాజు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ అభ్యర్థిగా తనకు, కూటమి బలపరిచిన అమలాపురం టిడిపి పార్లమెంట్ అభ్యర్థిగా హరీష్ మాథూర్ లకు సైకిల్ గుర్తుపై ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థించారు. అనంతరం జగన్ ప్రభుత్వం తీసుకువచ్చిన ల్యాండ్ టైటిలింగ్ చట్టం జీవో ప్రతులను తగలబెట్టారు. ల్యాండ్ టైటిలింగ్ చట్టంతో భూ యజమానులకు భూమి పై హక్కులు కోల్పోవడమే నన్నారు. ఈ నల్ల చట్టాన్ని టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే రద్దు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వనచర్ల వెంకటేశ్వరరావు పంతగడి సత్యనారాయణ పొత్తూరి మల్లికార్జున వర్మ కుంచనపల్లి ఆదినారాయణ దొమ్మేటి రమణ కుమార్ గొల్లపల్లి గోపి దూడల స్వామి లతో పాటు పలువురు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న దాట్ల సుబ్బరాజు

రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి రామకృష్ణ ప్రచారం

ముమ్మిడివరం : సార్వత్రిక ఎన్నిల్లో రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థులను గెలిపించాలని ముమ్మిడివరం నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి దడాల రామకృష్ణ కోరారు. ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని మహిపాల చెరువు, పేయ్యిల వారి పేట, కొండేపూడి వారి పేట, బొండాయి కోడు తూము, కొండాలమ్మ చింత, జిఎంసి బాలయోగి కాలనీ, తదితర ప్రాంతాల్లో శుక్రవారం పెనుమాల సుధీర్ ఆధ్వర్యంలో ఆర్పిఐ అభ్యర్థి రామకృష్ణ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కాశి వెంకట రమణ, బళ్ల సత్యనారాయణ, పి.దుర్గ బాబు, జనిపల్లి సత్య నారాయణ, పంతగడి నరసింహ మూర్తి, ఉచ్చిల షాల్మన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రచారంలో పాల్గొన్న దడాల రామకృష్ణ

దమ్మెన్నులో నమూనా ఇవిఎంలతో ..

ఉండ్రాజవరం : ఎంఎల్ఎ జి.శ్రీనివాస్ నాయుడు ను మరోసారి నిడదవోలు ఎంఎల్ఎగా అత్యధిక మెజారిటీతో గెలిపించాలని దమ్మెన్ను సర్పంచ్ గురజర్ల వీర వెంకట సత్యనారాయణ అన్నారు. శుక్రవారం గ్రామంలో కాలువ పూడికతీత పనులు నిర్వహిస్తున్న ఉపాధి హామీ కూలీల పని ప్రదేశంలో ఆయన నమూనా ఇవిఎంలతో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సభ్యుడు గురజర్ల వెంకటలక్ష్మి, పంచాయతీ వార్డు మెంబరు గురజర్ల అరుణకుమారి, కొడవటి సూరి పండు, కండెల్లి శేఖర్, పెచ్చెట్టి నాగేశ్వరరావు, జుత్తిగ హేమానందం, దారం వీరన్న తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు నమూనా ఇవిఎంలతో ప్రచారం చేస్తున్న సర్పంచ్, మాజీ ఎంపిటిసిలు

జగన్నాథపురంలో టిడిపి ఇంటింటి ప్రచారం

ప్రజాశకి-గోపాలపురం

సంక్షేమ పథకాలు అమలు, రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కూటమి అధికారంలోకి రావాలని వివరిస్తూ జగన్నాథపురం గ్రామంలో టిడిపి నాయకులు, జనసేన పార్టీ నాయకులు, మహిళలు కలిసి ఇంటింటా ఎన్నికల ప్రచారం, ర్యాలీ చేపట్టారు. శుక్రవారం జగన్నాథ పురం గ్రామంలో కూటమి బలపరిచిన అభ్యర్థులు ఎంపీ, ఎంఎల్ఎ వారి గుర్తులు, ఇవిఎంలు ఏ విధంగా ఓటు వేసే విధానం ను ప్రజలకు వివరిస్తూ ఇంటింటికి, ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు , మహిళలు మాట్లాడుతూ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని చెప్పారు. వైసిపి ప్రభుత్వం లో రాష్ట్రం అభివృద్ధి మరిచారని అన్నారు. సామాన్యులు తీవ్ర అవస్థలు పడుతున్నారని అన్నారు. హామీలు అమలు కాలేదని అన్నారు. రాష్ట్రం అభివద్ధి సంక్షేమం చంద్రబాబుతోని సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు పసుమర్తి పెద్దబ్బులు, కాట్రగడ్డ సురేష్, పసుమర్తి గంగాధర్, పసుమర్తి వీరరాఘవులు, కోడూరి రఘురాం, కోడూరి శ్యాంబాబు, ఆస్ట్రేలియాలో టిడిపి ప్రెసిడెంట్, పసుమర్తి బాబి, గమిడి రాఘవులు, పోసిన గణపతి, మహిళలు యూత్ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రచారంలోపాల్గొన్న టిడిపి నాయకులు, మహిళలు

తాడిపూడిలో కరాటం..

తాళ్లపూడి: కూటమి విజయంతోనే రాష్ట్రంలో ప్రజలందరికీ సుస్థిర సుపరిపాలనతో పాటు రాష్ట్ర అభివద్ధి కూడా సాధ్యమని సీనియర్ రాజకీయ నాయకులు కరాటం రాంబాబు అన్నారు. కొవ్వూరు నియోజకవర్గం టిడిపి అభ్యర్థి ముప్పిడి వెంకటేశ్వరరావు తో సీనియర్ రాజకీయ నాయకులు కరాటం రాంబాబు శుక్రవారం మండలంలోని తాడిపూడి గ్రామంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. టిడిపి ముప్పిడి అభ్యర్థి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కూటమి బలపరిచిన పార్టీల అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ప్రచార రథంపై అభ్యర్థి ముప్పిడితోపాటు కరాటం రాంబాబు, గంటా యిఔష్ణ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో మాజీ సర్పంచ్ భీమరాజు టిడిపి నాయకులు నామ కొండబాబు తో పాటు మూడు పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ముప్పిడితో ప్రచారంలో కరాటం తదితరులు

యర్నగూడెంలో హోరా హోరీగా ప్రచారం

దేవరపల్లి: యర్నగూడెంలో వైసిపి మరియు కూటమి బలపరిచిన పార్టీ శ్రేణులు శుక్రవారం హోరా హోరీగా ఎన్నికల ప్రచార ర్యాలీలు నిర్వహించారు. ఎన్నికల సమయం ఆసన్నం కావటంతో గ్రామంలో వాడిగా వేడిగా వాతావరణం నెలకొంది. మధ్యాహ్నం నుంచి వాతావరణం మబ్బులతో కూడి చల్లగా వుండటంవల్ల ప్రచారాలు హుషారుగా సాగాయి అకస్మాత్తుగా సాయంత్రం వర్షం కురవడంతో ప్రచారాలకు ఆటంకం ఏర్పడింది. ఏవిధమైన ఎన్నికల నిభంధనలు ఉల్లంఘించకుండా ఘర్షణలు కలగకుండా దేవరపల్లి ఎస్ఐ బందోబస్తుతో ర్యాలీలు పర్యవేక్షించారు.

యర్నగూడెంలో టిడిపి,జనసేన పార్టీలశ్రేణలు ర్యాలీ

పార్టీలో చేరిన వారితో జ్యోతుల నెహ్రూ

టిడిపిలో పలువురి చేరిక

ప్రజాశక్తి-గండేపల్లి

మండలంలోని వైసిపికి చెందిన పలువురు నాయకులు శుక్రవారం టిడిపిలో చేరారు. టిడిపి మండల అధ్యక్షుడు పోతుల మోహనరావు, వెలమాటి కాశి ఆధ్వర్యంలో జ్యోతుల నెహ్రూ సమక్షంలో వీరు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. పరిమి బాబు ఆధ్వర్యంలో జ్యోతుల నెహ్రూ సమక్షంలో పార్టీలో చేరారు. వీరందరికీ నెహ్రూ పార్టీ కండువాలతో స్వాగతం పలికారు. నెహ్రూ మాట్లాడుతూ ఎన్నికలు నాలుగు రోజుల్లో వస్తున్న నేపథ్యంలో కూడా ఈరోజుకీ టిడిపిలోకి చేరికలు జరుగుతున్నాయంటే వైసిపి రాష్ట్రంలో తట్టా బుట్టా సర్దుకోవాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్ నాయకత్వంలో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి అభివృద్ధి సంక్షేమాన్ని సమాన స్థాయిలో అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కోర్పు లచ్చయ్య దొర, బొల్లంరెడ్డి రామకృష్ణ, వెంపాటి రాజు, దొమ్మ శ్రీను, సుంకవల్లి రమేష్, ఎల్.రామకృష్ణ పాల్గొన్నారు.

జ్యోతుల నెహ్రూను కలిసిన గ్రామస్తులు

నెహ్రూకు పలువురి మద్దతు

ప్రజాశక్తి - జగ్గంపేట

మండలంలోని ఇర్రిపాకలో టిడిపి అభ్యర్థి జ్యోతుల నెహ్రూకు ఆ గ్రామ సేనాపతి కులస్తులు మద్దతు పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో తమ గ్రామానికి మంచి గుర్తింపు తెచ్చిన నాయకుడు జ్యోతుల నెహ్రూ అని, ఎక్కడికెళ్లినా ఇర్రిపాక గ్రామం అంటే ప్రత్యేక గౌరవాన్ని ఇస్తారని తెలిపారు. ఆ గౌరవం మాకు జ్యోతుల నెహ్రూ వల్లే వచ్చిందని ఈ ఎన్నికల్లో ఆయనను గెలిపిస్తామన్నారు.

బాలయోగి బాటలో నడుస్తా

ప్రజాశక్తి-తాళ్లరేవు

తన తండ్రి, మాజీ లోక్ సభ స్పీకర్ గంటి మోహనచంద్ర బాలయోగి బాటలో నడుస్తానని టిడిపి అమలాపురం ఎంపీ అభ్యర్థి గంటి హరీష్ మాధుర్ అన్నారు. మండలంలోని పార్టీ కార్యాలయంలో దాట్ల సుబ్బరాజుతో కలిసి శుక్రవారం నిర్వహించిన సమావేశంలో హరీష్ మాట్లాడారు. లోక్ సభ స్పీకర్‌గా బాలయోగి చేసిన అభివృద్ధి మరువలేనిదన్నారు. తన తండ్రి కలలుగన్న కోటిపల్లి రైల్వే లైన్ రప్పించి కోనసీమ వాసులకు రైలు కూత వినిపిస్తానన్నారు. మండలంలో ఉన్న పలు సమస్యలను పార్టీల నాయకులు హరీష్ దృష్టికి తీసుకువచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కారం చేయడానికి కృషి చేస్తానని హరీష్ హామీ ఇచ్చారు. మండలంలో తాళ్లరేవు, బాబా నగర్, తూర్పుపేట, ఉప్పంగలలో శ్మశాన వాటికలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పలువురు ఆయన దృష్టికి తీసుకొచ్చారు.

భవన కార్మికులపై అక్రమ కేసు కొట్టివేత

ప్రజాశక్తి-కాకినాడ

13 మంది భవన నిర్మాణ కార్మికులపై పెట్టిన తప్పుడు కేసును శుక్రవారం కాకినాడ మొబైల్ కోర్టు కొట్టివేసింది. ఇసుక సమస్యను పరిష్కరించి, ఆత్మహత్య చేసుకున్న కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో అప్పటి వ్యవసాయ శాఖ మంత్రి కురసాల కన్నబాబుకు వినతిపత్రం ఇవ్వడానికి వెళ్లిన భవన నిర్మాణ కార్మికులు, సిఐటియు నాయకులపై అక్రమ కేసులు బనాయించారు. వైసిపి అధికారంలోకి రాగానే నూతన ఇసుక పాలసీ పేరుతో ఇసుక తవ్వకాలు, అమ్మకాలను మూడు నెలల పాటు నిషేధించడంతో నిర్మాణరంగంపై ఆధారపడిన రాష్ట్రవ్యాప్తంగా 25 లక్షల కుటుంబాలు ఉపాధి దొరక్క, అప్పులు పుట్టక కుటుంబాలను పోషించుకోలేక రాష్ట్రవ్యాప్తంగా 25 మంది భవన నిర్మాణ కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. ఇసుక త్వరగా విడుదల చేయాలని ఉపాధి కోల్పోయిన కార్మికులకు రూ.10 వేల జీవన భతి కల్పించాలని కోరుతూ ఎపి బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ పిలుపు మేరకు అప్పటి మంత్రి కన్నబాబు ఇంటికి వినతిపత్రం ఇచ్చేందుకు వెళ్లడంతో పోలీసులు అడ్డుకున్నారు. అరెస్టులు చేసి అక్రమ కేసులు బనాయించారని సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దువ్వా శేషబాబ్జి, చెక్కల రాజ్ కుమార్ తెలిపారు. పోలీసులపై దాడికి పాల్పడ్డారని, పబ్లిక్‌ను ఆటంకపరిచారని, కన్నబాబు ఆస్తులు ధ్వంసం చేశారనే ఆరోపణలకు నిరూపణ కాలేదని కాకినాడ మొబైల్ కోర్టు కేసుని కొట్టివేసిందని తెలిపారు. ఆకలి మంటలతో సహాయం చేయాలని అర్థించిన కార్మికుల పట్ల జగన్ ప్రభుత్వం ఇంత నిర్బంధాన్ని పాల్పడడాన్ని కార్మికులు గమనించి జరుగుతున్న ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని ఎపి బిల్డింగ్ అండ్ అదర్ కన్ స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నిట్ల శ్రీను, రొంగల ఈశ్వరరావు పిలుపునిచ్చారు. ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పథకాలను పునరుద్ధరించేంత వరకు తమ పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ప్రముఖ న్యాయవాది మహ్మద్ జవహర్ ఆలీకి, వారి జూనియర్లు కె.దుర్గా భవానీకి, ఆనంద్, కె.నాగజ్యోతికి ధన్యవాదలు తెలిపారు.

హర్షం వ్యక్తం చేస్తున్న కార్మికులు, నాయకులు

బిజెపి పాలనలో ప్రమాదంలో ప్రజాస్వామ్యం

ప్రజాశక్తి - సామర్లకోట

పదేళ్ల బిజెపి పాలనలో ప్రజాస్వామ్యం తీవ్రస్థాయిలో ప్రమాదంలో ఉందని, దేశ రక్షణకు ప్రతి ఒక్కరూ ఇండియా కూటమి పార్టీలకు మద్దతు ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ కాకినాడ ఎంపీ అభ్యర్థి మాజీ కేంద్రమంత్రి మల్లిపూడి మంగపతి పల్లంరాజు పిలుపునిచ్చారు. శుక్రవారం సామర్లకోట బ్రౌన్‌పేట్ సెంటర్ నుంచి కాంగ్రెస్ పార్టీ ఎంపీ ఎంఎల్ఎ అభ్యర్థులకు మద్దతుగా రోడ్ షో చేపట్టారు. ఈ కార్యక్రమానికి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాజీ కౌన్సిలర్ సంగినీడు భవన్నారాయణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పల్లంరాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 30 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉంటే నేటికీ భర్తీ చేయలేదని, అగ్నివీర్ పథకం దేశ రక్షణకు ప్రమాదకరమన్నారు. గతంలో ఏ ప్రధానీ మోడీ అంతలా దిగజారి మాట్లాడలేదని పదేళ్లలో ఏం చేశారో చెప్పకుండా మళ్లీ గెలిపించాలని కోరడం దారుణం అన్నారు. దేశవ్యాప్తంగా ధరలు ఆకాశాన్ని అంటుతున్నా, నిరుద్యోగం పెరిగిపోతున్నా మోడి పట్టించుకోవడం లేదన్నారు. తెలుగు రాష్ట్రాలకు మోడీ సర్కార్ పదేళ్లలో చేసింది శూన్యం అని విమర్శించారు. కాంగ్రెస్‌ను అధికారంలోకి తెస్తే ప్రజలకు సూపర్ సిక్స్ పథకాలు అందజేయడంతో పాటు ప్రత్యేక హోదా హామీ అమలవుతుందన్నారు. స్థానిక రైల్వే స్టేషన్ సెంటర్లోని మహాత్మా గాంధీ విగ్రహానికి పెద్దాపురం కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల దొరబాబు, తన కాంగ్రెస్ అధ్యక్షుడు సంగినీడు భవన్నారాయణ పూలమాలలు వేసి నివాళ లర్పించారు. అనంతరం మండలంలోని ఉండూరు హుస్సేన్‌పురం, వేట్లపాలెం, జి.మేడపాడు గ్రామాల్లో పల్లంరాజు రోడ్ షో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పెద్దాపురం అభ్యర్థి తుమ్మల దొరబాబు కాకినాడ రూరల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మట్టా శివప్రసాద్, నాయకులు శ్రీనివాసు కసిరెడ్డి వీర్రాజు ఎన్నికల పరిశీలకులు పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రోడ్ షోలో పాల్గొన్న పల్లంరాజు తదితరులు

'జయలక్ష్మి' డిపాజిటర్లకు న్యాయం

ప్రజాశక్తి-కాకినాడ

జయలక్ష్మి కో ఆపరేటివ్ బ్యాంకు డిపాజిట్‌దారులకు అండగా ఉంటామని కాకినాడ ఎంఎల్ఎ ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి హామీ ఇచ్చారు. విజయవాడ సెంట్రల్ ఎంఎల్ఎ మల్లాది విష్ణు, ఎపి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ పికె.రావు, కందాళ రవి, పిండిప్రోలు రాజా, రాయవరపు ప్రభాకర్, భమిడిపల్లి మూర్తి, అజ్జరపు సత్యనారాయణ మూర్తి శుక్రవారం ఎంఎల్ఎ ద్వారంపూడిని కలిశారు. జయలక్ష్మి కో ఆపరేటివ్ బ్యాంకుకు ఇప్పటికీ రూ.500 కోట్ల విలువైన ఆస్తులు ఉన్నాయన్నారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో వైసిపి విజయం సాధిస్తుందని, ఆ తర్వాత రాబోయే ఆరు నెలల్లో వాటిని వేలం పాట ద్వారా రికవరీ చేస్తామన్నారు. ఆ డబ్బును డిపాజిట్‌దారులు అందరికీ రూపాయికి రూపాయి చెల్లిస్తామని హామీ ఇచ్చారు. ఈ బ్యాంకులో ఎక్కువగా డిపాజిట్లు చేసిన బ్రాహ్మణులు ఉన్నారని, ఈ విషయంలో ఎవరూ భయపడవద్దని తెలిపారు.

వార్డులో ప్రచారం చేస్తున్న దొరబాబు సతీమణి చంద్రకళ

దొరబాబు సతీమణి చంద్రకళ ప్రచారం

ప్రజాశక్తి-సామర్లకోట

వైసిపి పెద్దాపురం ఎంఎల్ఎ అభ్యర్థి దవులూరి దొరబాబుకు మద్దతుగా ఆయన సతీమణి చంద్రకళ చేపట్టిన ఎన్నికల ప్రచారంలో ఆమెకు ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. సామర్లకోటలోని 4వ వార్డులో వార్డు కౌన్సిలర్ పిట్టా సత్యనారాయణ ఆధ్వర్యంలోచ వైసిపి ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని శుక్రవారం చంద్రకళ చేపట్టారు. తొలుత వార్డు పరిధిలోని కోదండరామపురంలో అంబేద్కర్ విగ్రహానికి ఆమె పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం అక్కడ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఎంఎల్ఎ, ఎంపీ ఓట్లు రెండూ ఫ్యాన్ గుర్తుపై వేసి ఘన విజయాన్ని ఇవ్వాలని కోరారు. స్థానికుడు విద్యావంతుడైన దవులూరి దొరబాబును గెలిపించుకుని అభివృద్ధికి సహకారం ఇవ్వాలని ఆమె అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో అవాల రాజేశ్వరి, పాలిక కుసుమ, చిట్టిమాని రాఘవ, లింగం శివ ప్రసాద్, పార్టీ నాయకులు ముమ్మిఁతి రమణ పాల్గొన్నారు.

నన్నయ విసి పద్మరాజుకు ప్రశంస

ప్రజాశక్తి కాకినాడ రూరల్

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం విసిగా ఆచార్య కె.పద్మరాజు బాధ్యతలు చేపట్టి ఏడాది పూర్తయిన సందర్భంగా శుక్రవారం యూనివర్సిటీ సెమినార్ హాల్లో ఘనంగా వార్షికోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం రాజమహేంద్రవరం, కాకినాడ, తాడేపల్లిగూడెం ప్రాంగణాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది హాజరయ్యారు. విసి ఆచార్య పద్మరాజు పాలనలో నన్నయ విశ్వవిద్యాలయ వార్షిక ప్రగతి నివేదికను సమర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి విసి ఆచార్య కె.పద్మరాజు మాట్లాడుతూ ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ అభివద్ధికి కృషి చేసిన పూర్వ విసిలను జ్ఞాపకం చేసుకున్నారు. విసి పదవిని హోదాగా కాకుండా బాధ్యతగా భావిస్తూ నన్నయ విశ్వవిద్యాలయ అభివృద్ధికి కషి చేస్తున్నామన్నారు. ఏడాది కాలంలో ఎన్నో అభివద్ధి కార్యక్రమాలు నిర్వహించి విశ్వవిద్యాలయ ఔన్నత్యాన్ని పెంచామన్నారు. 13, 14, 15 స్నాతకోత్సవాలను విజయవంతగా నిర్వహించి గవర్నర్ ద్వారా సుధామూర్తికి గౌరవ డాక్టరేట్ అందించామన్నారు. పిఎం ఉషా పథకంలో రూ.20 కోట్లు మంజూరు కావడం హర్షణీయమన్నారు. విశ్వవిద్యాలయ ప్రగతికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. నేషనల్ వెయిట్ లిఫ్టింగ్ పోటీలు, సహస్రాబ్ది ఉత్సవాలు విజయవంతంగా నిర్వహించామని తెలిపారు. సిబ్బంది అంతా తమ విధులను త్రికరణ శుద్ధిగా నిర్వహించాలని సూచించారు. రెండేళ్ల కాలంలో నూతన భవనాలు నిర్మిస్తున్నామని, అన్ని వసతులు కల్పించి విధుల నిర్వాహణకు చక్కని వాతావరణం ఏర్పాటు చేస్తామన్నారు. యూనివర్సిటీలో సెంట్రల్ లైటింగ్, వైఫై సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు. నూతన భవనాలు, నూతన కోర్సులు, నూతన అధ్యాపకులతో రానున్న కాలంలో మరింత అభివది సాధిస్తుందన్నారు.రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్ మాట్లాడుతూ నిత్యం విశ్వవిద్యాలయ అభివద్ధికి విసి పద్మరాజు కృషి చేస్తున్నారని అన్నారు. ఏడాది కాలంలో విజయవంతంగా పరిపాలన అందించి నూతన భవన నిర్మాణాలకు కషి చేస్తున్నారని తెలిపారు. 35 సంవత్సరాలు అపార అనుభవం కలిగిన పద్మరాజు విజ్ఞానవంతుడుగా విశ్వవిద్యాలయాన్ని సుస్థిర అభివద్ధికి కషి చేస్తున్నారని చెప్పారు. పీఎం ఉషా పథకంలో రూ.20 కోట్లు మంజూరు కావడానికి విశేష కషి చేసారని చెప్పారు. రూసా నుండి ఎనిమిది ప్రాజెక్టులు విశ్వవిద్యాలయానికి రావడం హర్షణీయమన్నారు. ఎవరిని నొప్పించకుండా విశ్వవిద్యాలయ అభివద్ధే లక్ష్యంగా పని చేస్తున్న అనుభవజ్ఞుడు విసి పద్మరాజు అని కొనియాడారు. అకడమిక్ డీన్ ఆచార్య పి.సురేష్ వర్మ మాట్లాడుతూ అకడమిక్, అడ్మినిస్ట్రేషన్‌లో విసి పద్మరాజు తనదైన ముద్రవేసుకున్నారని అన్నారు. సిడిసి డీన్ ఆచార్య కె.శ్రీరమేష్ మాట్లాడుతూ విసి పద్మరాజు విశ్వవిద్యాలయ సుస్థిరాభివద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు. తక్కువ కాలంలోనే ఎక్కువ అభివృద్ధి సాధించారని రానున్న కాలంలో వాటి ఫలితాలు విశ్వవిద్యాలయం చూస్తుందన్నారు. డీన్ ఫ్యాకల్టీ సైన్స్ ఆచార్య వై.శ్రీనివాసరావు మాట్లాడుతూ నూతన భవనాలు, నూతన కోర్సులను ఏర్పాటు చేసి విశ్వవిద్యాలయాన్ని అభివద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తున్నారన్నారు. ఆర్ట్స్ అండ్ కామర్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ ఆచార్య డి.జ్యోతిర్మయి మాట్లాడుతూ ఏడాది కాలం విజయవంతంగా పూర్తయిన సందర్భంగా విసి పద్మరాజుకు శుభాకాంక్షలు తెలిపారు. సైన్స్ అండ్ టెక్నాలజీ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ పి.విజయనిర్మల మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలోని మౌలిక వసతులు సమకూర్చారని అన్నారు. ఎఐ డేస్ వంటి కార్యక్రమాల్లో అధ్యాపకులను భాగస్వామ్యం చేశారని తెలిపారు. పిఎం ఉషా భవనం విశ్వవిద్యాలయ అభివద్ధికి చిహ్నంగా ఉంటుందన్నారు. అంతర్జాతీయ విలువలతో విశ్వవిద్యాలయం నడుస్తోందన్నారు. ఇంజనీరింగ్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ పి.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఇంజినీరింగ్ కాలేజ్ భవన నిర్మాణం విసి పద్మరాజు నాయకత్వంలో జరగడం ఆనందంగా ఉందన్నారు. ఇంజినీరింగ్ ల్యాబ్స్ అభివద్ధికి, అడహాక్ ఫ్యాకల్టీ భర్తీకి కృషి చేస్తున్నారని చెప్పారు. ఇంజినీరింగ్ కాలేజ్ కోర్సులలో విద్యార్థుల ప్రవేశాలు పెంచారని తెలిపారు.

విసి పద్మరాజును సత్కరిస్తున్న ప్రిన్సిపల్స్, సిబ్బంది

ఎన్నికల నిర్వహణకు పటిష్టంగా ఏర్పాట్లు

ప్రజాశక్తి-కాకినాడ

ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను జిల్లాలో సమర్ధవంతంగా అమలు చేయడంతో పాటు ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జె.నివాస్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల ఆర్ఒలు, అధికారులు తహశీల్దార్లు, ఎంపిడిఒలతో కలెక్టరేట్ నుంచి ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి పోలింగ్ రోజు దగ్గరపడుతున్న నేపథ్యంలో చివరి 72 గంటలు, పోటీలో నిలిచిన అభ్యర్థులు శనివారం సాయంత్రం 6 గంటలకు ప్రచారం ముగిసిన అనంతరం ఎఫ్ఎస్‌టి, ఎస్-ఎస్‌టి బృందాల ద్వారా తనిఖీలు, మండల కేంద్రాల్లో ఇవిఎం, వివి.ప్యాట్ స్ట్రాంగ్ రూముల ఏర్పాటు, పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన సదుపాయాల కల్పన, పోలింగ్ సిబ్బందికి భోజన, ఇతర వసతి, డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల ఏర్పాట్లు వంటి అంశాలపై చేపట్టాల్సిన చర్యలపై ఆయన చర్చించారు. సాధారణ ఎన్నికల నిర్వహణలో భాగంగా చివరి 72 గంటలు ఎఫ్ఎస్‌టి, ఎస్ఎస్‌టి బృందాలు అత్యంత కీలకంగా వ్యవహరించాలన్నారు. ప్రధానంగా క్రిటికల్ పోలింగ్ స్టేషన్ పరిధిలో విస్తత తనిఖీలు నిర్వహించాలని ఆయన స్పష్టం చేశారు. శనివారం సాయంత్ర 6 గంటలతో పోటీలో నిలిచిన అభ్యర్థులకు ప్రచారం చేసేందుకు గడువు ముగియనుందన్నారు. ప్రచారం ముగిసిన అనంతరం ఎటువంటి నగదు, ఇతర ప్రలోభ వస్తువులు పంపిణీ జరగకుండా కళ్యాణ మండపాలు, సామాజిక భవనాలు, ఇతర ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సాధించాలన్నారు. ప్రతి మండల కేంద్రంలో, తహశీల్దారు కార్యాలయంలో తాత్కాలిక ఇవిఎంలు, వివి.పాట్స్ స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు. పోలింగ్ రోజున ఇవిఎంలలో ఏమైనా సాంకేతిక సమస్యలు తలెత్తినా బెల్ ఇంజనీరింగ్ అధికారులు అందుబాటులో ఉంటారన్నారు. అంధులకు బ్రెయిలీ ఓటరు స్లిప్స్ పంపిణీ చేయాలన్నారు. ఎంపిడిఒలు మండల పరిధిలోని పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన అన్ని వసతులు, సదుపాయాలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రధానంగా తాగునీరు, విద్యుత్ సరఫరా, మరుగుదొడ్లు సక్రమంగా ఉండేలా చూడాలని, ప్రతి పోలింగ్ కేంద్రాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దాలన్నారు. ఓటర్లు వడదెబ్బకు గురికాకుండా షామియానాలు, కుర్చీలు ఏర్పాటు చేయాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ ద్వారా ప్రతీ పోలింగ్ కేంద్రం వద్ద మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి ఒఆర్ఎస్, మందులు అందుబాటులో వుంచాలని ఆయన తెలిపారు. వికలాంగులకు ప్రత్యేకంగా వీల్ చైర్స్ అందుబాటులో ఉంచాలన్నారు. పోలింగ్‌కు ముందు రోజు అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్లలో ప్రణాళిక ప్రకారం పోలింగ్ సామాగ్రిని పంపిణీ చేయాలన్నారు. పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రానికి 200 మీటర్ల పరిధిలో ఎటువంటి వాహనాలకు అనుమతి లేదన్నారు. పోలింగ్ కేంద్రాల్లోకి ఓటర్లు ఎవరు మొబైల్ ఫోన్లు తీసుకురాకూడదన్నారు. పోలింగ్ రోజున ఎటువంటి సమస్యలు తలెత్తిన తమ పరిధిలోని సెక్టార్, మైక్రో అబ్జర్వర్ అధికారులకు వెంటనే సమాచారం అందించాలన్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను సమర్ధవంతంగా అమలు చేస్తూ ప్రశాంత వాతావరణంలో పోలింగ్ ప్రక్రియ విజయవంతంగా ముగించేందుకు అధికారులు సమన్వయంతో చేయాలని అధికారులకు సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డిఆర్‌డిఎ పీడీ కె.శ్రీరమణి, డిపిఒ కె.భారతి సౌజన్య, డ్వామా పీడీ ఎ.వెంకటలక్ష్మి, డిఎంహెచ్ఒ డాక్టర్ జె.నరసింహ నాయక్, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ ఎం.శ్రీనివాసు, కాకినాడ, పెద్దాపురం డిఎల్‌డిఒలు ఇతర ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ నివాస్

సమావేశంలో మాట్లాడుతున్న సుబ్బరాజు

పోల్ మేనేజ్‌మెంట్ కీలకం

ప్రజాశక్తి - తాళ్లరేవు

50 రోజులుగా చేసిన ప్రచారంలో ప్రజలంతా కూటమికి మద్దతు ఇవ్వడానికి సిద్దంగా ఉన్నారని, వారిని పోలింగ్ బూత్ వరకూ చేర్చే బాధ్యత కార్యకర్తలపై ఉందని టిడిపి ముమ్మిడివరం ఎంఎల్ఎ అభ్యర్థి దాట్ల సుబ్బరాజు, ఎంపీ అభ్యర్థి హరీష్ మాధుర్ గుర్తు చేశారు. ధూళిపూడి వెంకటరమణ అధ్యక్షతన నిర్వహించిన కార్యకర్తల విస్తత సమావేశంలో వారు మాట్లాడారు. పోలింగ్ తేదీ దగ్గర పడుతుండంతో పోల్ మేనేజ్ మెంట్‌పై దృష్టి సారించాలని కోరారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్క ఓటూ కీలకమైనదని చెప్పారు. తొలుత తటస్థ ఓటర్లను ఓటింగ్ చేయించాలన్నారు. ఇప్పటివరకూ ప్రచారానికి సహకరించిన అందరికీ దన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో కూటమి మూడు పార్టీల కార్యకర్తలు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఆర్ఒ రామ్ సుందర్ రెడ్డి

పోలింగ్ సజావుగా సాగేలా చర్యలు

ప్రజాశక్తి-పిఠాపురం

పిఠాపురం నియోజకవర్గంలో పోలింగ్ ప్రక్రియ సజావుగా సాగేందుకు పోలింగ్ సిబ్బంది పటిష్ట చర్యలు చేపట్టాలని నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్‌సుందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం పట్టణంలో మున్సిపల్ కళ్యాణ మండపంలో పోలింగ్ ప్రక్రియకు సంబంధించి డిస్ట్రిబ్యూషన్ సెంటర్లో పోలింగ్ సామాగ్రి పంపిణీ, పోలింగ్ కేంద్రాల్లో వసతులు ఇతర ఏర్పాట్లపై సెక్టార్, రూట్ అధికారాలు, ఎంపిడిఒలు, తహశీల్దార్లతో ఆర్ఒ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిఠాపురం నియోజకవర్గంలో ఈ నెల 13న జరిగే పోలింగ్ ప్రక్రియ నిమిత్తం 242 పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు.

ర్యాలీలో పాల్గొన్న ఎంఎల్ఎ చినరాజప్ప, వెంకట రమణ

కూటమి అభ్యర్థులకు మద్దతుగా ర్యాలీ

ప్రజాశక్తి - సామర్లకోట

కూటమి బలపరిచిన టిడిపి పెద్దాపురం ఎంఎల్ఎ అభ్యర్థి నిమ్మకాయల చినరాజప్ప, జనసేన పార్టీ ఎంపీ అభ్యర్థి తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ విజయం కోరుతూ పెద్దాపురం నియోజకవర్గంలో శుక్రవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. బ్రౌన్‌పేట సెంటర్‌లో భారీ బైక్ ర్యాలీని టిడిపి అభ్యర్థి సిట్టింగ్ ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప ప్రారంభించగా, ప్రచార రథంపై జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు తుమ్మల రామస్వామి (బాబు), నియోజకవర్గ బిజెపి కన్వీనర్ విత్తనాల వెంకటరమణ ర్యాలీని నడిపించారు. నాయకులు అడబాల కుమార స్వామి, తోటకూర శ్రీనివాస్, రాజా సూరిబాబు రాజు ఆధ్వర్యంలో భారీగా పాల్గొన్నారు. ఈ ర్యాలీలో టిడిపి నాయకులు బడుగు శ్రీకాంత్, కంటే జగదీశ్, యార్లగడ్డ రవిచంద్రప్రసాద్, ముత్యం రాజుబాబు, గోలి వెంకట అప్పారావు చౌదరి, వల్లూరి దొర, ఎస్.రెహ్మాన్, ఎండి సైపుల్లా, అందుగుల జార్జి చక్రవర్తి, గొల్లపల్లి కామరాజు, సలాది వెంకటేశ్వర రావు, దాట్ల శ్రీనివాస్, నిమ్మకాయల కిరణ్, జనసేన జిల్లా కార్యదర్శి పిట్టా జానకి రామారావు, జిల్లా మహిళా నాయకులు పెంకే వెంకటలక్ష్మి, మంచెం సాయి, సరోజ వాసు పాల్గొన్నారు.

విజయోత్సవం నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నీ విజేతలు

ఆర్‌పిఎల్ టోర్నీ విజేత సీతారాంపురం

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండలం పటవల పంచాయతీ రాఘవేంద్రపురంలో స్థానిక యూత్ సభ్యులు నిర్వహించిన రాఘవేంద్రపురం ప్రీమియర్ లీగ్ (ఆర్‌పిఎల్) క్రికెట్ టోర్నీ విజేతగా సీతారాంపురం జట్టు నిలిచింది. ఇటీవల పది రోజులుగా నిర్వహిస్తున్న ఈ టోర్నీలో భాగంగా శుక్రవారం సాయంత్రం తాళ్లరేవు, సీతారాంపురం జట్ల మధ్య ఫైనల్ పోటీ రసవత్తరంగా సాగింది. ఫైనల్లో సీతారాంపురం జట్టు నాలుగు వికెట్లకు 92 పరుగులు చేయగా, తాళ్లరేవు జట్టు 8 వికెట్లు కోల్పోయి 56 పరుగులు మాత్రమే చేయగలిగింది. విజేతగా నిలిచిన సీతారాంపురం, రన్నరప్ స్థానం సాధించిన తాళ్ళరేవు జట్లకు టిడిపి రైతు విభాగం అధ్యక్షుడు కొత్తూరు కాశి ఈశ్వరుడు బహుమతులను అందజేశారు.

ఫార్మాట్ సి-7

(రాజకీయ పార్టీలు వార్తా పత్రికలు, సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు మరియు పార్టీ వెబ్‌సైట్లలో ప్రచురించుట కొరకు)

పెండింగ్‌లో ఉన్న క్రిమినల్ కేసులు ఉన్న వ్యక్తులకు సంబంధించిన సమాచారం, అభ్యర్థులుగా ఎంపిక చేయబడిన వారు, అటువంటి ఎంపికకు గల కారణాలతో పాటు, నేర పూర్వగాములు లేని ఇతర వ్యక్తులను అభ్యర్థులుగా ఎందుకు ఎంపిక చేయలేరు.

ధిక్కార పిటిషన్ (సి), 2011 లోని డబ్ల్యుపి (సి) నం. 536లో 2018 నాటి నం॥ 2192లో గౌరవనీయమైన సుప్రీంకోర్టు 13-2-2020 నాటి ఉత్తర్వును అనుసరించి జారీ చేసిన కమీషన్ ఆదేశాల ప్రకారం

రాజకీయ పార్టీ పేరు : **యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ**
ఎన్నికల పేరు : **ఆంధ్రప్రదేశ్ శాసనసభ**
రాష్ట్రం పేరు : **ఆంధ్రప్రదేశ్**
1) నియోజకవర్గం : **47 కొత్తపేట నియోజకవర్గం**
2) అభ్యర్థి యొక్క పేరు : **జగ్గిరెడ్డి చిర్ల**

Sl. No.			
1.	నేర పూర్వగాములు		
	a.	నేరాల స్వభావం	1. పోలీసు చట్టంలోని సెక్షన్ 143, 341, 290, 188, 109 r/w 149 I.P.C మరియు సెక్షన్ 32
	b.	కేసు సంఖ్య	1. రావులపాలెం పోలీస్ స్టేషన్ నందు ఎఫ్.ఐ.ఆర్. నంబర్ 222/2018
			2. రావులపాలెం పోలీస్ స్టేషన్ నందు ఎఫ్.ఐ.ఆర్. నంబర్ 135/2018
	c.	కోర్టు పేరు	1. జుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్, కొత్తపేట
			2. జుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్, కొత్తపేట
	d.	అభియోగాలు మోపబడ్డాయా లేదా అవును / కాదు	అవును
	e.	నేరారోపణ తేదీ ఏదైనా ఉంటే	లేదు
	f.	శిక్ష అనుభవించిన వివరాలు ఏదైనా ఉంటే	లేదు
	g.	ఏదైనా ఇతర సమాచారం ఇవ్వవలసి ఉన్నదా	లేదు
2.	అభ్యర్థి ఎంపికకు గల కారణాలు కేవలం ఎన్నికల్లో గెలవడం మాత్రమే కాదు, సదరు అభ్యర్థి యొక్క అర్హతలు, విజయాలు మరియు మెరిట్‌కు సంబంధించినవిగా సూచించబడతాయి (100 పదాలకు మించకూడదు)		ఈ నియోజకవర్గంలో అభ్యర్థి కొన్ని విశేషమైన పనులు సేవలు చేసి ఉన్నారు. అది సామాన్య ప్రజలలో అత్యంత ప్రజాదరణ పొందింది. అభ్యర్థి ప్రజా సేవలో ప్రసిద్ధి చెందినాడు, ప్రఖ్యాతి గన్నవాడు మరియు మంచి ప్రజాదరణ పొందినాడు. మరియు నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటాడు. ఆయన అభివృద్ధే ధ్యేయంగా ఉన్న యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ ఆయనను ఈ స్థానం నుంచి పోటీకి దింపాలని నిర్ణయించింది
3.	నేరపూరిత పూర్వాపరాలు లేని ఇతర వ్యక్తులను అభ్యర్థిగా ఎందుకు ఎంపిక చేయలేకపోవడానికి కారణాలు (100 పదాలకు మించకూడదు)		సంబంధిత పార్టీ నిర్వహించిన సర్వేలో అభ్యర్థి తన ప్రత్యర్థి అభ్యర్థులందరి కంటే స్పష్టంగా ముందున్నాడు. అభ్యర్థిపై కేసులు హేయమైన స్వభావం మరియు అభ్యర్థి ప్రతిష్టను దెబ్బతీసేందుకు నమోదు చేయబడ్డాయి, కలిగి ఉండలేదు.

సంతకం
లేళ్ళ అప్పిరెడ్డి
రాష్ట్ర ప్రధాన కార్యదర్శి
యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ

రాజోలు పోరు రసవత్తరం

▸ మాజీ మంత్రితో మాజీ ఐఎఎస్ ఢీ ▸ మొదటి గెలుపుపై వైసిపి ఆశలు ▸ పట్టు సాధించేందుకు జనసేన సిద్ధం

ప్రజాశక్తి-రాజోలు

రాజోలు అసెంబ్లీ స్థానానికి ప్రధాన పార్టీలైన వైసిపి, కూటమి(టిడిపి, జనసేన,బిజెపి), కాంగ్రెస్ పార్టీల నుంచి ముగ్గురు బరిలో నిలిచారు. ప్రధాన పార్టీ అభ్యర్థులిద్దరూ ఆర్థిక, అంగబలాల్లో సమాన స్థాయిలో ఉండడంతో రాజోలు పోరు ఆసక్తి రేపుతోంది. వైసిపి అభ్యర్థిగా మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు, కూటమి బలపరిచిన రాజోలు నియోజకవర్గ జనసేన పార్టీ ఎంఎల్ఎ అభ్యర్థిగా దేవ వరప్రసాద్ పోటీ చేస్తున్నారు. ఇక్కడి నుంచి వరుసగా మూడవ సారి పోటీ లో దిగుతున్న గొల్లపల్లి రెండవ సారి గెలవాలని ప్రయత్నిస్తున్నారు. 2019లో త్రిముఖ పోటీలో రాష్ట్రం లో గెలిచిన ఒకే ఒక్క జనసేన సీటు రాజోలు.అదే లెగసీ ని కోనసాగించాలని ప్రత్యర్థి ఓటమే లక్ష్యంగా కూటమిలో పార్టీలు పనిచేస్తున్నాయి.

ఒకనాడు టిడిపి కంచుకోట

రాజోలు.. టిడిపి ఆవిర్భావం నుంచి ఆ పార్టీకి కంచుకోట. 1983 నుంచి 5 పర్యాయాలు టిడిపి విజయం సాధించింది. ఎ.వి.సూర్యనారాయణ రాజు నాలుగు సార్లు, గొల్లపల్లి సూర్యారావు ఒకసారి టిడిపి తరుపున పోటీ చేసి గెలుపొందారు. పార్టీ ఆవిర్భావం నుంచి రాజోలులో వైసిపి ఒక్కసారి కూడా పట్టు సాధించలేదు. 2014 లో వైసిపిని టిడిపి ఓడించింది, 2019 లో వైసిపిపై జనసేన విజయం సాధించింది. రాష్ట్రంలో జనసేన గెలిచిన ఏకైక సీటు రాజోలుదే.



విజయం కోసం వైసిపి ప్రయత్నం

రెండు పర్యాయాలు వరుసగా ఓటమి పాలైన వైసిపి ఈసారి ఎలాగైనా జెండా ఎగురవేయాలని చూస్తోంది. రాజోలు నియోజకవర్గంలో పట్టున్న రాపాక వరప్రసాద్‌ను కాదని మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావుకి అధిష్టానం సీటు కేటాయించింది. మాజీ ఎంఎల్ఎ, స్థానికంగా బలమైన నాయకుడిగా ఉన్న సూర్యారావు తొలుత ఆయనకు దూరంగా ఉన్నా రాపాక వర్గం అధిష్టానం జోక్యంతో ప్రస్తుతం ఇద్దరూ కలిసి పనిచేస్తున్నారు. గొల్లపల్లి సూర్యారావు 10 ఏళ్ల నియోజకవర్గంలో ఉండటం కలిసొచ్చే అంశమని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.

కాంగ్రెస్ అభ్యర్థిగా సరెళ్ల

రాజోలు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థిగా సరెళ్ల ప్రసన్న కుమార్ పోటిలో ఉన్నారు. ప్రసన్న కుమార్ పాస్టర్ కావడంతో పాటు పాస్టర్ సంఘానికి అధ్యక్షుడిగా ఉన్నారు. సిపిఎం, సిపిఐలు కాంగ్రెస్ ను బలపరచడం వంటి అంశాలు ప్రసన్న కుమార్ కు కలిసోచ్చే అంశాలు 2004, 2009 లో కాంగ్రెస్ వరుసగా రెండు సార్లు రాజోలు లో గెలిచింది. ప్రస్తుతం కాంగ్రెస్ ఓటు బ్యాంకు ని కాపాడుకునేందుకు ప్రచారం ముమ్మరం చేశారు.

రాజోలు నియోజకవర్గ స్వరూపం

మండలాలు: రాజోలు, మలికిపురం, సఖినేటిపల్లి, మామిడికుదురు (7 గ్రామాలు)
మొత్తం ఓటర్ల సంఖ్య : 210,996
పురుషులు: 105,258
మహిళలు: 105,737

కీలక సామాజిక వర్గాలు

ఎస్సిలు-58 వేలు, బిసిలు-60 వేలు, కాపులు-62 వేలు, కమ్మ, రాజు, బ్రాహ్మణ, వైశ్య - 13వేలు

పివి.రావు సేవలు చిరస్మరణీయం

ప్రజాశక్తి-యంత్రాంగం

పలు చోట్ల రాష్ట్ర మాల మహానాడు వ్యవస్థా అధ్యక్షులు స్వర్గీయ పివి.రావు జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటాలకు దళిత నాయకులు పూలమాలలు వేసి నివాళులుఅర్పించారు. పలువురు మాట్లాడుతూ పివి.రావు సేవులు చిరస్మరణీయమని అన్నారు.

ఐ.పోలవరం: ఎస్సి వర్గీకరణ పై అలుపెరగని పోరాటం చేసిన యోధుడు, మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షుడు పివి.రావు అని మాల మహానాడు జిల్లా కార్యదర్శి రేవు శ్రీను అన్నారు. పివి.రావు జయంతిని శుక్రవారం పాతఇంజరం -ఎదుర్లంక వారధి వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పివి.రావు చిత్రపటానికి రేవు శ్రీను, దళిత నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. శ్రీను మాట్లాడుతూ ఇప్పుడు కూడా కొన్ని రాజకీయ పార్టీలు తమ రాజకీయం కోసం, మళ్లీ వర్గీకరణను తెరమీదకు తీసుకొస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జనిపల్లి విప్లవ కుమార్, తాళ్లూరి ప్రసాద్, ఉంద్రు సింహాద్రి, గుత్తాల ప్రసాద్, కుంచే చినబాబు,సాధనాల శివ తదితరులు పాల్గొన్నారు. **అమలాపురం (అల్లవరం) :** అల్లవరం మండలం బోడసకుర్రు గ్రామం కమసాల మామిడిలో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం రాష్ట్ర మాల మహానాడు వ్యవస్థా అధ్యక్షులు పివి.రావు జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు .ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మాల మహానాడు అధ్యక్షులు జల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎ,బి,సి, డి వర్గీకరణ వద్దు ఐక్యతే ముద్దు అనే నినాదంతో తుది శ్వాస ఉన్నంతవరకు పోరాటం చేసిన మహనీయుడు పి.రావు అని అన్నారు. అటువంటి మహానీయుని అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని, ఇప్పటికీ మాలలు ఐక్యతగా ఉన్నారంటే ఆనాడు పివి.రావు చేసినటువంటి పోరాటమే అని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మోసుగంటి దుర్గారావు, సెక్రెటరీ అంబటి లక్ష్మణరావు, ఉపాధ్యక్షులు విప్పర్తి రామకృష్ణ, రొక్కాల నాగేశ్వరరావు, ముత్తాబత్తుల శ్రీను, నేరేడుమిల్లి నాగరాజు, నాగ బత్తుల సురేష్, బీర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. **కపిలేశ్వరపురం :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచన విధానాన్ని, స్వర్గీయ పివి.రావు ఉద్యమ స్ఫూర్తిని , ఆదర్శంగా తీసుకొని ఈనెల 13న జరిగే ఎన్నికల్లో మండపేట నియోజకవర్గ దళితులంతా ఆదరాభిమానంతో ఓటు వేయాలని మాల మహానాడు ఉభయగోదావరి జిల్లాల ప్రధాన కార్యదర్శి మాదే ప్రసాదరావు పిలుపునిచ్చారు. శుక్రవారం కపిలేశ్వరపురం మండలం కాలేరు గ్రామంలో మత్తాల మధుసూదనరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మండపేట నియోజకవర్గం లో జరుగుతున్న ఎన్నికలు దళితుల ఆత్మ గౌరవానికి పెత్తందార్ల అహంకారానికి మధ్య జరుగుతున్న ఎన్నికలుగా మేము భావిస్తున్నామన్నారు. శిరోమండనం కేసులో న్యాయస్థానం ద్వారా దోషిగా నిరూపించబడిన వైసిపి అభ్యర్థికి వ్యతిరేకంగా ఓటు వేసి 27 ఏళ్లుగా ఏ ప్రలోభాలకు లొంగకుండా న్యాయం కోసం పోరాటం చేస్తున్న వెంకటాయపాలెం దళిత సోదరులకు మరింత అండగా ఉండాలని ప్రసాదరావు కోరారు. మనకు జరిగిన అన్యాయాన్ని అంబేద్కర్ ఇచ్చిన ఓటు అనే ఆయుధంతో ఎదుర్కొని తగిన గుణపాఠం చెప్పి మండపేట నియోజకవర్గ దళితుల ఆదరాభిమానాన్ని చాటాలని కోరారు. కార్యక్రమంలో మత్తాల మధుసూదనరావు, నాతి చంద్రశేఖర్, బక్కి సతీష్ , దళిత నాయకులు పాల్గొన్నారు. **ముమ్మిడివరం:** ఎస్సి ఉప కులాల ఐక్యత కోసం సుప్రీమ్ కోర్టులో ఎస్సి వర్గీకరణకు వ్యతిరేకంగా పోరాడిన ధీరోదాత్తుడు, మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షుడు దివంగత పివి .రావు అని జాతీయ అధ్యక్షుడు పండు అశోక్ కుమార్ అన్నారు. మండలంలోని ఆనాతవరం పివి రావు ఘాట్ ఆవరణలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు జల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన శుక్రవారం పివి.రావు జయంతి ఘనంగా జరిగింది. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన అశోక్ కుమార్ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి మరియు పివి. రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వం చట్ట విరుద్ధంగా చేసిన ఎస్సి వర్గీకరణ పై న్యాయ పోరాటం చేసి సుప్రీమ్ కోర్టులో వర్గీకరణ చెల్లదనే తీర్పు ద్వారా ఎస్సి ఉప కులాల ఐక్యతకు పాటుపడ్డారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మిమ్మితి చిరంజీవి, పెయ్యిల పరశురాముడు, నాతి శ్రీనివాసరావు, గూటం సాయి, నక్కా సర్వేశ్వర రావు, మంగం నాగ భూషణం, మాదే సిద్ధులతో పాటు పలువురు మాలమహానాడు కార్యకర్తలు పాల్గొన్నారు.

పాతఇంజరం -ఎదుర్లంక వారధి పివి.రావు జయంతి

బోడసకుర్రు గ్రామం కమసాల మామిడిలో పివి.రావు జయంతి

అనాతవరంలో పివి.రావు ఘాట్ వద్ద జయంతి వేడుకలు

పంపిణీ చేస్తున్న పోసికుమార్, జయకుమార్ తదితరులు

వృద్ధులకు దుస్తుల పంపిణీ

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం రూరల్

స్ఫూర్తి చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయం వద్ద శుక్రవారం ట్రస్ట్ ఫౌండర్ ముత్యాల.సత్య పోసికుమార్ దంపతుల ఆధ్వర్యంలో వృద్ధులకు దుస్తుల పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా నిత్యాన్నదాన మహా యజ్ఞ దాతలు జి.జయ కుమార్, జయప్రద దంపతులు హాజరై జి.జయ కుమార్ తల్లి సూర్యకాంతం జ్ఞాపకార్థం వృద్ధులకు భోజనాలు, దుస్తులు అందజేశారు. ఈ సందర్భంగా స్ఫూర్తి చారిటబుల్ ట్రస్ట్ సేవలు ఆదర్శనీయమని కొనియాడారు. ఈ సందర్భంగా పోసి కుమార్ మాట్లాడుతూ దాతలు జయ కుమార్, జయప్రద దంపతుల సేవలు ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కెవిఆర్.సాగర్,బి.దుర్గ తదితరులు పాల్గొన్నారు.

ఓటర్లకు అవగాహనా సదస్సు

ప్రజాశక్తి-చాగల్లు

చాగల్లు మండలం బ్రాహ్మణగూడెం గ్రామంలో శుక్రవారం చాగల్లు ఎస్ఐ పేరూరి నాగరాజు ఆధ్వర్యంలో త్వరలో నిర్వహించే సార్వత్రిక ఎన్నికలపై ఓటర్లు చేయవలసినవి, చేయకూడని పనులను గురించి గ్రామంలోని అవగాహన సదస్సు ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎన్నికల ఏర్పాట్లపై సమావేశం

చాగల్లు మండల ప్రజాపరిషత్ కార్యాలయము నందు శుక్రవారం కొవ్వూరు నియోజకవర్గం సహాయ ఎన్నికల అధికారి, తహశీల్దార్ యం.సావిత్రి మరియు మండల పరిషత్ అభివద్ధి అధికారి యన్.బుజ్జి ఈనెల 13న నిర్వహించే సార్వత్రిక ఎన్నికల ఏర్పాట్లపై పంచాయతీ కార్యదర్శులు, విఆర్ఒలతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సహాయ ఎన్నికల అధికారి, తహశీల్దార్ యం.సావిత్రి మరియు మండల పరిషత్ అభివద్ధి అధికారి యన్.బుజ్జి మాట్లాడుతూ మండలంలో పోలింగ్ స్టేషన్ల నందు ఓటర్లకు మరియు ఎన్నికల పోలింగ్ సిబ్బందికి ఇబ్బంది కలగకుండా తీసుకోవలసిన మంచి నీరు, షామియాన వగైరా సదుపాయాలు గురించి సమావేశము ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమములో పంచాయతీ కార్యదర్శులు, విఆర్ఒలు పాల్గొన్నారు.

ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేయాలి

ప్రజాశక్తి-ఆలమూరు

వైసిపి ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ విధానం రుద్దు చేయాలని సీనియర్ లాయర్, టిడిపి రాష్ట్ర లీగల్ సెల్ అధికార ప్రతినిధి కప్పల సునీల్ కుమార్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో పలువురు లాయర్లతో కలసి ఆయన విలేకరుల సమావేశంలో శుక్రవారం మాట్లాడారు. దేశం మొత్తం మీద ఏ రాష్ట్రం తీసుకురాని ఈ చట్టాన్ని ఆంధ్రప్రదేశ్లో ఎందుకు తీసుకోవచ్చారని ఆయన ప్రశ్నించారు. అయితే నెపాన్ని మాత్రం నీతిఅయోగ్ పై నెట్టాలని చూసిన వైసిపి నాయకుల దుశ్చర్యలను ప్రజలు గమనించారని ఆయన అన్నారు. న్యాయవాదులు ఆరు నెలల పాటు పోరాడినా, కేంద్ర ప్రభుత్వం రెండుసార్లు చట్టాన్ని తిప్పి పంపినా సవరణలు చేయకుండా గెజిట్ నోటిఫికేషన్ ఇవ్వడం ఏ మేరకు సమంజసం అని ఆయన విమర్శించారు. ఈ చట్టం అమల్లోకి రావడం వల్ల చిన్న,సన్నకారు రైతులతో పాటు చిన్నపాటి స్థలాలు ఉన్నవారు సైతం ఎన్నో ఇబ్బందులు పడతారన్నారు. ప్రజల ఆస్తుల పత్రాలను తమ వద్ద ఉంచుకొని, ప్రజలకు జిరాక్స్ పత్రాలు ఇస్తానన్న వైసిపి ప్రభుత్వాన్ని గతంలో కానీ, భవిష్యత్తులో కానీ చూడమని ఆయన అన్నారు. రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ ఈ దేశ ప్రజలకు ఇచ్చిన హక్కులను కాలరాసేలా ఉన్న ఈ చట్టం గురించి ప్రజలంతా తెలుసుకొని అవగాహన పెంచుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు అనుసూరి గోవిందు, కె.ధనరాజు, తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్ శక్తుల నుంచి భారత్‌ను విముక్తి చేయాలి

ప్రజాశక్తి - కొవ్వూరు రూరల్

దేశ ప్రజల సంపదను లూటీ చేసి కొల్లగొడుతున్న కార్పొరేట్ శక్తుల నుంచి భారత్‌ను విముక్తి చేయాలని, బిజెపి దాని మిత్ర పక్షాలన ఓడించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం.సుందరబాబు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక కార్యాలయంలో రాష్ట్ర కమిటీ ప్రచురించిన బుక్ లెట్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలకు, కార్పొరేట్ అనుకూల విధానాలకు అనుకూలంగా ఆంధ్రప్రదేశ్‌లోని పాలక వైసిపి, ప్రతిపక్ష టిడిపిలు మద్దతు పలుకుతున్నాయి. రాష్ట్రానికి తీవ్ర ద్రోహం చేసిన బిజెపికి అనుకూలంగా వ్యవహరిస్తున్నాయి. రాష్ట్రానికి ఇవ్వాల్సిన ప్రత్యేక హోదాను, విభజన హామీలను కేంద్రంలో బిజెపి అమలు చేయకుండా రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేసిందన్నారు. బడ్జెట్ లోటును, వెనుకబడిన ప్రాంతాలకు ఇవ్వాల్సిన ప్రత్యేక నిధులను కేంద్ర ప్రభుత్వం ఇవ్వడం లేదన్నారు. 32 మంది ప్రాణ త్యాగాలతో సాధించుకున్న విశాఖ ఉక్కును ప్రయివేటుకు కట్టబెడుతుందన్నారు. రాష్ట్రంలోని గంగవరం పోర్టును, నెల్లూరులోని దామోదరం సంజీవయ్య విద్యుత్ ప్లాంట్‌ను ఆదానీకి కట్టబెట్టిందన్నారు.

బుక్‌లెట్‌ను ఆవిష్కరిస్తున్న సుందరబాబు తదితరులు

బిజెపి ప్రవేశపెట్టిన నూతన విద్యా చట్టం, విద్యుత్ చట్టం, సిఎపి చట్టం తదితర అన్ని ప్రజా వ్యతిరేక చట్టాలకు పార్లమెంట్‌లో వైసిపి, టిడిపిలు రెండూ అనుకూలంగా ఓటు వేశాయన్నారు. రాష్ట్రానికి ద్రోహం చేస్తున్న బిజెపి విధానాలపై వైసిపి, టిడిపి, జనసేనలు నోరు మెదపడం లేదన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కన్నా వారి స్వప్రయోజనాల కోసం చూసుకుంటున్నారన్నారు. రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం ఉద్యమాలపై నిర్బంధాన్ని ప్రయోగించిందని గుర్తు చేశారు. అక్రమ కేసులు బనాయించిందన్నారు. ఉద్యోగులకు సకాలంలో వేతనాలు చెల్లించలేని స్థితికి రాష్ట్రాన్ని దిగజార్చిందన్నారు. వారంలో సిపిఎస్ రద్దు చేస్తామన్న హామీని అమలు చేయలేదన్నారు. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులందర్నీ రెగ్యులరైజ్ చేస్తామని, సమాన పనికి సమాన వేతనం అమలు చేస్తామన్న హామీలను విస్మరించిందన్నారు. కోట్లాది రూపాయల విద్యుత్ భారాన్ని ప్రజలపై మోపిందని తెలిపారు. రాష్ట్రానికి ద్రోహం చేస్తున్న బిజెపితో టిడిపి, జనసేనలు కూటమి కట్టి పోటీ చేస్తున్నాయన్నారు. రాష్ట్రానికి ద్రోహం చేస్తున్న బిజెపి, బిజెపితో అంటకాగుతున్న టిడిపి, జనసేనలను, నిరంకుశ వైసిపిని ఓడించాలని, మరియు వామపక్షాలు, ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు వల్లేపల్లి నరసింహామూర్తి, భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) జిల్లా గౌరవ అధ్యక్షులు మైగాపుల నాగేశ్వరరావు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మద్దుకూరి దొరయ్య కొవ్వూరు సిఐటియు కమిటీ కార్యదర్శి బీరా రవి, చాగల్లు సిఐటియు ప్రధాన కార్యదర్శి కె.కె.దుర్గారావు, తాళ్లపూడి మండల ప్రధాన కార్యదర్శి సుంకర వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపల్

అడ్వాన్స్డ్ క్రియేటివిటీపై సర్టిఫికేట్ కోర్సు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

స్థానిక ఆర్ట్స్ కళాశాలలో ఈ నెల 15 నుంచి జెకెసి, ఐఎసిటి ఇన్‌స్టిట్యూట్ ఆధ్వర్యంలో టెన్త్, ఇంటర్, డిగ్రీ చదివిన విద్యార్థులకు 'అడ్వాన్స్డ్ క్రియేటివిటీ'పై సర్టిఫికెట్ కోర్సును నిర్వహిస్తున్నామని ప్రిన్సిపల్ డాక్టర్ రామచంద్ర ఆర్‌కె తెలిపారు. షార్ట్ టర్మ్ కోర్సులైన సర్టిఫికెట్ కోర్సు ఇన్ కంప్యూటర్ అప్లికేషన్, సర్టిఫికెట్ కోర్సు ఇన్ అడ్వాన్స్డ్ కంప్యూటర్ అప్లికేషన్, డిటిపి, వీడియో ఎడిటింగ్, లాంగ్ టర్మ్ కోర్సులు అయిన విఎఫ్ఎక్స్, కంపోస్టింగ్ ప్లస్, త్రీడి యానిమేషన్లలో శిక్షణ ఇస్తామని జెకెసి కో-ఆర్డినేటర్ డాక్టర్ హరినాథ్‌రెడ్డి తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు ఈ నెల 14న కళాశాలలో జరిగే అవగాహనా సదస్సుకు హాజరు కావాలని కోరారు. ఇతర వివరాలకు 9030110847, 8519966620, 7981862200 నెంబర్లను సంప్రదించాలన్నారు.

పాలసీలపై 18 శాతం జిఎస్‌టిని తగ్గించాలని వినతి

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

జీవిత బీమా, ఆరోగ్య బీమా పాలసీలపై ప్రస్తుతం విధిస్తున్న 18శాతం జిఎస్‌టిని తగ్గించాలంటూ అఖిల భారత బీమా ఉద్యోగుల సంఘం నాయకులు ఎంపీ అభ్యర్థి పురంధేశ్వరిని కలిసి విన్నవించారు. జీవిత బీమా రంగం పూర్తి స్థాయిలో ప్రభుత్వ రంగంలో కొనసాగడానికి వీలుగా చర్యలు తీసుకోవాలన్నారు. జీవిత బీమా పాలసీల ప్రీమియంలపై ప్రత్యేక ఆదాయ పన్ను రాయితీ కల్పించాలన్నారు. తద్వారా ఎక్కువ మంది ప్రజలు బీమా పాలసీలు తీసుకొని పొదుపు చేయడం, బీమా రక్షణ పొందేలా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. యూనివర్సల్ పెన్షన్ పథకం ద్వారా అసంఘటిత రంగంలో ఉన్న కార్మికులందరికీ పెన్షన్ సౌకర్యం కల్పించాలన్నారు. నాలుగు సాధారణ ప్రభుత్వ బీమా రంగ సంస్థలను కలిపి వేయాలని, అందులో ఉద్యోగులకు ఫ్యామిలీ పెన్షన్ సౌకర్యం 30శాతం వరకు పెంచాలని వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో రాజమండ్రి డివిజన్ అధ్యక్షులు గుబ్బల రాంబాబు, ప్రధాన కార్యదర్శి ఎం.కోదండరామ్, నాయకులు మాథ్యూస్, భరణి, సత్యదేవ, జి.శ్రీనివాస్, ఈశ్వరరావు, సుబ్బారావు, విశ్వనాథ్, పిఎస్ఎన్.రాజు పాల్గొన్నారు.

మాట తప్పని నాయకుడు జగన్

రాజమహేంద్రవరం రూరల్ వైసిపి అభ్యర్థి వేణు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

మాట తప్పని, మడమ తిప్పని నాయకుడు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని రాజమహేంద్రవరం రూరల్ వైసిపి అభ్యర్థి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ అన్నారు. కాతేరులో ఎంపి అభ్యర్థి గూడూరి శ్రీనివాస్, రాష్ట్ర పచ్చదనం, సుందరీకరణ కార్పొరేషన్ ఛైర్మన్ చందన నాగేశ్వర్ ఆధ్వర్యంలో వేణు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ 2024 ఎన్నికల మేనిఫెస్టోను కూడా అధికారంలోకి వస్తే తూ.చ తప్పకుండా అమలు చేస్తామన్నారు. జగన్ సుపరిపాలనను ప్రజలు మళ్లీ కోరుకుంటున్నారన్నారు. తమ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల వల్ల ప్రజల జీవన ప్రమాణాలు పెరిగాయన్నారు. ప్రజా సంకల్ప యాత్ర ద్వారా ప్రజల కష్టాలను దగ్గరుండి చూసిన జగన్ అధికారంలోకి వచ్చిన తరువాత వాలంటీర్, సచివాలయం వ్యవస్థ ద్వారా పాలనను ప్రజల ముంగిట ఉంచారన్నారు. వారి కష్టాలను కడతేర్చారన్నారు. అటువంటి నాయకుడికి మళ్లీ అధికార పగ్గాలు ఇస్తే మన భవిష్యత్తుకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉంటుందన్నారు. ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఎంపీ అభ్యర్థి గూడూరి శ్రీనివాస్ మాట్లాడుతూ కూటమి పేరుతో ప్రజలను మోసం చేసేందుకు వస్తున్న చంద్రబాబు కల్లబొల్లి మాటలను ప్రజలు నమ్మేస్థితిలో లేరన్నారు. చందన నాగేశ్వర్ మాట్లాడుతూ రాజమండ్రి రూరల్‌లో మళ్లీ వైసిపి జెండా రెపరెపలాడటం ఖాయమన్నారు.

పేద, మధ్యతరగతి వర్గాల అభ్యున్నతికి కృషి

కాకినాడ పార్లమెంటు వైసిపి అభ్యర్థి చలమలశెట్టి సునీల్

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

రాష్ట్రంలో ఉన్న నిరుపేదలు, మధ్యతరగతి వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్న వ్యక్తి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి అని కాకినాడ వైసిపి పార్లమెంటు అభ్యర్థి చలమలశెట్టి సునీల్ అన్నారు. వైసిపి ఐదేళ్ల పాలనలో అన్ని వర్గాల అభివృద్ధికి ఆయన ఎనలేని సహకారం అందించారన్నారు. కిందిస్థాయి ప్రజలను ఉద్దేశించి ఏ రాష్ట్రంలో లేని విధంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. కాకినాడ రూరల్ లో శుక్రవారం జరిగిన కాపు సమ్మేళనంలో

సమావేశంలో మాట్లాడుతున్న చలమలశెట్టి సునీల్

కాకినాడ రూరల్ ఎంఎల్ఎ అభ్యర్థి కురసాల కన్నబాబుతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సునీల్ మాట్లాడుతూ రూ.లక్షల కోట్లు ఖర్చు చేసి సంక్షేమ పథకాలను వైసిపి అమలు చేసిందన్నారు. మళ్లీ వైసిపి అధికారం చేపట్టబోతుందని, పేదలకు మరిన్ని సంక్షేమ పథకాలను అమలు చేసేందుకు జగన్ సిద్ధంగా ఉన్నారన్నారు. కాపు సామాజిక వర్గానికి జగన్ అధిక ప్రాధాన్యతను ఇస్తున్నారన్నారు. కాపుల సంక్షేమమే ధ్యేయంగా కాపు కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి పెద్ద ఎత్తున నిధులను కేటాయించే విధంగా పనిచేస్తానన్నారు. రాజకీయ పదవుల్లో జగన్ కాపులకు పెద్దపీట వేశారన్నారు. తాను గెలుపొందిన వెంటనే కాకినాడ జిల్లా వ్యాప్తంగా అన్ని వర్గాల యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కషి చేస్తానన్నారు. పరిశ్రమలను స్థాపించి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కోసం స్కిల్ డెవలపింగ్ శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేయిస్తానన్నారు.

'జగనన్నే ముద్దు..అబద్ధాల బాబు వద్దు'

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

జగనన్నే ముద్దు అని అబద్దాల బాబు వద్దు అంటూ రాజమండ్రి సిటీ వైసిపి అభ్యర్థి మార్గాని భరత్‌రామ్ ప్రచారం చేశారు. శుక్రవారం నగరంలోని 45వ వార్డులో కస్సే రాజేష్ ఆధ్వర్యంలో రాజమండ్రి లోక్‌సభ వైసిపి అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్‌తో కలిసి ఆయన ప్రంచారం నిర్వహించారు. మహిళలు హారతులతో వారికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎంపీ భరత్ మాట్లాడుతూ 2014లో చంద్రబాబు రమారమి 640 హామీలతో ప్రజలను నమ్మించి ఓట్లు వేయించుకున్నాడన్నారు. అధికారంలోకొచ్చిన తరువాత వాటిని విస్మరించారన్నారు. విభజన హామీలు, ప్రత్యేక హోదా వంటి వాటిని ప్రధాని వద్ద ఎప్పుడూ చంద్రబాబు ప్రస్తావించలేదన్నారు. తన వ్యక్తిగత పనులను చక్కదిద్దుకోవడానికే సమయం అంతా వథా చేశారన్నారు. 2018లో ఎన్‌డిఎ నుంచి బయటకు వచ్చి 'ధర్మ పోరాటం' పేరుతో ఢిల్లీలో నిరసనలు తెలిపారన్నారు. ప్రధాని మోదీని నోటికొచ్చినట్టు దూషించి, అమిత్ షాను ఘోరంగా అవమానించి నేడు సిగ్గు లేకుండా మళ్లీ ఎన్‌డిఎతో జతకట్టారని విమర్శించారు. టిడిపి మేనిఫెస్టోను ప్రజలెవరూ విశ్వసించడం లేదన్నారు. జగనన్న 2019 ఎన్నికల్లో ఏవైతే హామీలిచ్చారో వాటన్నింటినీ అమలు చేసి జనరంజక పాలన ద్వారా ప్రజల గుండెల్లో స్థానం సంపాదించారన్నారు. అందుకే ప్రజలంతా 'అబద్ధాల బాబు వద్దు..జగనన్నే ముద్దు' అంటున్నారన్నారు. నగరంలో ఎంపీగా తాను చేసిన అభివృద్ధిని చూసి ఎంఎల్ఎగా గెలిపించాలని కోరారు. రాజమండ్రిలో ఆదిరెడ్డి కుటుంబం 16 ఏళ్ల పాటు పదవుల్లో ఉండి నగరాన్ని భ్రష్టు పట్టించిందన్నారు.

ఐదేళ్ల అరాచక పాలన అంతం

జనసేన అభ్యర్థి పంతం నానాజీ 8 అంశాలతో మినీ మేనిఫెస్టో

ప్రజాశక్తి -కరప

ఒక్క అవకాశం అని రాష్ట్రాన్ని నిలువునా ముంచాడని, మరో అవకాశం ఇస్తే రాక్షస పాలనే రాజ్యమేలుతుందని, ఓటుతో ఐదేళ్ల అరాచక పాలనకు చరమగీతం పాడాలని కూటమి అభ్యర్థి పంతం నానాజీ అన్నారు. శుక్రవారం కరప మండలంలో పెద్దాపురపాడు, యండమూరు, విజయరాయుడుపాలెం, 47వ డివిజన్‌లో ఆయన రోడ్ షో నిర్వహించారు. నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి పూలు జల్లుతూ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో మోడీ రాష్ట్రంలో చంద్రబాబు అధికారం చేపడితే అభివద్ధి, సంక్షేమంలో రాష్ట్రం ముందుకెళ్తుందన్నారు. ఈ ఐదేళ్లలో విధ్వంసకరమైన పాలనతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. అన్ని వ్యవస్థలు నిర్వీర్యం చేశారన్నారు. ఈ లోటుని పుడ్చాలంటే కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాలన్నారు.కాకినాడ రూరల్‌లో ఎనిమిది అంశాలతో మినీ మేనిఫెస్టోను సిద్ధం చేశామని, మౌళిక సదుపాయాలు, స్థానిక పరిశ్రమల్లో యువతకు ఉద్యోగ అవకాశాలు, ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ప్రత్యేక బృందం ఏర్పాటు, ఎన్‌టిఆర్ బీచ్ సుందరీకరణ వంటి ప్రధాన అంశాలతో కాకినాడ రూరల్‌ని అభివృద్ధి చేయనున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వాన్ని కోరుకునే ప్రతి ఒక్కరు గాజు గ్లాసుకు ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కాకినాడ రూరల్‌లో శాసనసభ ఎన్నికలు శాంతియుతంగా జరుపుకుందామని కూటమి అభ్యర్థి పంతం నానాజీ అన్నారు. అధికార వైసిపి పార్టీ పోలీసులతో బైండోవర్ కేసులు పెట్టించి, జనసైనికులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. ప్రత్యర్థులు ఓటర్లను అభ్యర్థించుకోవడం తప్పులేదు కానీ భయభ్రాంతులకు గురి చేస్తే జన సైనికులు అన్ని రకాలుగా సిద్ధంగానే ఉన్నామన్నారు. నియోజకవర్గంలో ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా ఎన్నికలు జరుపుకుందామని ఆయన తెలిపారు.

ప్రచారం చేస్తున్న పంతం నానాజీ తదితరులు